www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME




తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 164 | గురువారం | 10, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## తెలంగాణలో కమలం పార్టీని
# అడుగుపెట్టనివ్వను

- మోదీ మణిపూర్‌లో మంటలు రాజేశారు
- మేం తెలంగాణలో కుల గణన చేసి చూపించాం
- మోదీ 20 కోట్లకుపైగా ఉద్యోగాలు ఇవ్వాలి
- గాడ్సే వారసులను, మోదీని ఓడించాలి
- తెలంగాణలో మేం బీజేపీకి అవకాశం ఇవ్వం
- అహ్మదాబాద్ సీడబ్ల్యూసీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**అహ్మదాబాద్:** అధికారం చేపట్టిన తర్వాత దేశంలో మోదీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతీ ఒడ్డున మనం ఇక్కడ సమావేశమయ్యాం. గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా, దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో మనం ప్రయత్నిస్తున్నాం.

గాడ్సే ఆలోచన విధానాన్ని దేశంలో వ్యాపింపజేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారు. గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకునేందుకు గాంధీ కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ మిత్రులు, దేశ నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరూ మోదీకి వ్యతిరేకంగా పోరాడాలి. మోదీ రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చారు. వాటికి వ్యతిరేకంగా రైతులు 14 నుంచి 15 నెలలు ధర్నాలు చేసినా చర్చలకు రాలేదు. మోదీ మణిపూర్‌లో మంటలు రాజేశారు. దేశ మూల వాసుల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం మోదీ చేశారు. మరో వైపు, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ నాలుగు వేల

మిగతా 2లో..

## దేశానికి తెలంగాణ
# దారి చూపింది

- రేవంత్ బీసీ బిల్లు కేంద్రానికి పంపించారు
- అయినా కేంద్రం చర్యలేవీ?
- వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛపై దాడి
- దేశాన్ని ఎక్స్‌రే తీయాలి
- అహ్మదాబాద్ ఏఐసీసీ సమావేశంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

2 లో..



## భూటాన్, పాకిస్తాన్, శ్రీలంకలో కంటే
# ఇండియాలోనే పెట్రో రేట్లు ఎక్కువ

- సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా?
- దేశ పౌరుల జీవితాలు అతలాకుతలం
- అంతర్జాతీయంగా క్రూడ్ ధరలు తగ్గినా దేశంలో ధరలను కేంద్రం పెంచుకుంటూ పోతుంది
- ఇదేనా కేంద్రం చెప్పిన అచ్చే దిన్?
- కేంద్ర ప్రభుత్వ పెట్రో సెస్ వలన రాష్ట్రాలకు ఆర్థిక అన్యాయం
- పెంచిన పెట్రో, గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి కేటీఆర్ డిమాండ్
- కేంద్ర పెట్రోలియం మంత్రి హార్దీప్ సింగ్ పూరికి కేటీఆర్ లేఖ




**హైదరాబాద్,ఏప్రిల్ 9 (వార్త వేదిక సూర్య):** మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం "మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్"గా మారింది. పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోడీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు.



దేశఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు.

ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హార్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్.పి.జి ధరలు భారత్ లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.

ఎల్పీజీ సిలిండర్ ధర 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్ గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు.

గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలు ప్రస్తావించారు.



కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్ల పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం "మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్"గా మారిందని విమర్శించారు.

మోడీ చెప్పిన "అచ్చే దిన్" అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమత మవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు.

మిగతా 2లో..



# బాబు నీటి దోపిడి

- చంద్రబాబు చేతిలోకి సాగర్
- అంటే తెలంగాణ చేతి నుంచి ఆంధ్రా చేతికి ఆ ప్రాజెక్టును ఇవ్వడమే
- సాగు నీటి మంత్రి ఉత్తమ్ కు సోయి లేదు
- నీళ్ల మంత్రి కాదు.. కన్నీళ్ల మంత్రి
- రాష్ట్రంలో పరోక్షంగా చంద్రబాబు పాలన
- తెలంగాణ నీళ్లను దొంగలించుకుపోతున్నారు
- సాగర్‌ను ఆంధ్రా సీఆర్‌పిఎఫ్ అప్పగించడాన్ని ఆపాలి
- నిర్ణయం మార్చుకోకపోతే రైతుల ఆందోళన బాట
- మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 9 (వార్త వేదిక సూర్య):** ఎన్నికలప్పుడు కేసీఆర్ చేసిన హెచ్చరికలు ఒక్కొక్కటి నిజమవుతున్నాయి. రాష్ట్రం లో కేసీఆర్ పథకాలు వెనక్కి పోతున్నాయి. నదీ జలాల్లో తెలంగాణ హక్కులు హరించుకుపోతున్నాయి. పదేళ్ల కేసీఆర్ పాలన లో కృష్ణా గోదావరి జలాల్లో మనకున్న వాటాను పూర్తిగా వినియోగించుకున్నాం. ఇపుడు తెలంగాణ నీళ్ల ను దొంగలించుకుపోతున్నారు. చంద్రబాబు ఏపీ సీఎం అయ్యాక ఈ ధోరణి పెరిగిపోయింది.

మిగతా 2లో..

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలి

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ

**హైదరాబాద్, ఏప్రిల్9(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం



నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం నాంపల్లిలోని టీఎస్జీవో భవన్లో జరిగిన హైదరాబాద్ అడహక్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరా బాద్ జర్నలిస్టులకు నివాస స్థలాలు అందించే విషయంలో ప్రభుత్వాలు అలసత్వ వైఖరిని

మిగతా 2లో..



## మహిళలకు రుణం ఇవ్వడానికి
# బీజేపీకి మనసురాదా?

- కార్పొరేట్లకు 16.5 లక్షల కోట్లు రుణమాఫీ
- మహిళా సంఘాలకు కేంద్రం 15 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి
- అబద్దాలతో మహిళలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- గ్యాస్ ధరను పెంచి మహిళలపై మోదీ సర్కార్ గుదిబండను మోపింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఏప్రిల్ 9 (వార్త వేదిక సూర్య):** మహిళలకు స్వావలంభన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని, మహిళా సంఘాలకు రూ 15 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను కేంద్ర ప్రభుత్వం అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

కార్పొరేట్ కంపెనీలకు రూ. 16.5 లక్షల మేర రుణమాఫీ చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మహిళలకు ఇవ్వడానికి మాత్రం మనసు రావడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెబుతూ మహిళలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నదని మండి పడ్డారు. బుధవారం తెలంగాణ మహిళా సాధి కారత సమాఖ్య సంఘం సభ్యులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కేసీఆర్ హయాంలో ఎప్పుడూ తాము

మిగతా 2లో..







## ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

**- రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ పిఅండ్‌టి కాలనీలో వేసవి కాల నీటి ఎద్దడిని ఎదుర్కొవడానికి క్యాన్ నెంబర్ కలిగిన ప్రతి ఇంటికి 500 రూపాలకే 5 వేల లీటర్ల నీటి ట్యాంకర్ సరఫరా చేసే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంచినీటి సెంటర్‌కు ఆయన ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఈ సదుపాయం వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్‌చంద్ర, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పద్మావతిపాపయ్యయాదవ్, సాగర్‌గౌడ్, ఖాజా, శ్రీనాథ్ రెడ్డి, సంగారెడ్డి,నదీమ్, అంతారం నరేష్, సుమన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**- సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు డి.జగదీష్**

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** పేద ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మోయలేని భారాన్ని మోపుతుందని సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్ చేశారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేసన్ పరిధిలోని కాళీమందిర్ చౌరస్తాలో సీపీఎం మండల కార్యదర్శి డప్పు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పేద మహిళలకు పోగరహిత వంట అవకాశాన్ని అందించాలన్న ఉద్దేశంతో 2016లో పీఎం ఉజ్వల యోజన కట్టేల పొయ్యిలో వండే మా తల్లులకు గౌరవంగా చిన్న ఉద్దేశం అని కూడా చెప్పారు. ఇప్పుడు అదే తల్లులపై బండ



రూపంలో భారం మోపారన్నారు. ఇప్పటికే రోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలలతో సామాన్య జనం పౌష్టికాహారానికి దూరమవుతున్నారన్నారు. అభివద్ధి ముసుగులో భారం మోపాలని చూస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ విషయమై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఉద్యమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**భూదాన్ పోచంపల్లి ఏప్రిల్ 9(వార్త వేదిక సూర్య):**
ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర అందించాలని మండల ప్రత్యేక అధికారి రమణి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని , ఇండ్ల నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను



వివరించి నిబంధన ప్రకారం పనులు పూర్తి చేయాలని అన్నారు . వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రా పర్తి భాస్కర్ గౌడ్ , ఎంపీ ఓ మజీద్, ఆర్ఐ వెంకటరెడ్డి, ఈ జిఎస్ ఏపీవో కృష్ణమూర్తి, ఏపీఎం నీరజ, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మార్కెట్ కమిటీ ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాబు నీటి దోపిడి

**మొదటి పేజీ తరువాయి..**

కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్లపై పట్టింపు లేదు. చంద్రబాబు తన చేయాలనుకున్న నీటి దోపిడిని చేసేస్తున్నారు. నాగార్జున సాగర్‌లో ములుగు సీఆర్‌పిఎఫ్ బెటాలియన్ పోయి విశాఖ సీఆర్‌పిఎఫ్ బెటాలియన్ వచ్చింది. సాగర్ పూర్తిగా చంద్రబాబు చేతిలోకి వెళ్లిపోయింది

కేసీఆర్ సీఎం ఉన్నన్ని రోజులు సీఆర్‌పిఎఫ్ బలగాలను సాగర్‌కు రానివ్వలేదు. కేసీఆర్ కృష్ణా ప్రాజెక్టులను కేఆర్‌ఎంబికి తాకట్టు పెట్టే ప్రయత్నం చేశారని కాంగ్రెస్ వితండ వాదం చేసింది. లక్ష మంది తో కేసీఆర్ సభ పెట్టేసే సరికి కాంగ్రెస్ ప్రభుత్వం తోక ముడిచి, కృష్ణా ప్రాజెక్టులను కేఆర్‌ఎంబికి అప్పగించమని అసెంబ్లీ లో తీర్మానం చేసింది.అసెంబ్లీ లో తీర్మానం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మారలేదు. తెలంగాణ నిధులు ఢిల్లీ కి తెలంగాణ నీళ్లు ఆంధ్రకు అన్నట్టు పరిస్థితి తయారైంది. చంద్రబాబు అంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వణుకుతుందో అర్థం కావడం లేదు. వయా చంద్రబాబు ఈ ప్రభుత్వం మోడీ కి దగ్గరైంది.

సీ ఆర్ పి ఎఫ్ కు సాగర్ ను అప్పజెప్పడం అంటే తెలంగాణ చేతి నుంచి ఆంధ్రా చేతికి ఆ ప్రాజెక్టును ఇవ్వడమే. సాగు నీటి మంత్రి ఉత్తమ్ కు సోయి లేదు. దోచుకుందాం దాచుకుందాం అనే పని లో సీఎం మంత్రులు బిజీ గా ఉన్నారు. రాష్ట్రం లో పరోక్షంగా చంద్రబాబు పాలన సాగుతోంది

నీళ్ల పై ముఖ్యమంత్రికి శ్రద్దలేదు .ఢిల్లీకి మూటలు పంపడం పైనే సీఎం 24 గంటలు బిజీగా ఉన్నారు.

మళ్ళీ సమైక్య పాలన రోజులు వస్తున్నాయి. పరిస్థితులు ఇలానే ఉంటే హైదరాబాద్ కు తాగు నీళ్లు కూడా రావు. కేసీఆర్ పాలన లో రెండు పంటలకు నీళ్లు ఇచ్చాం. ఇపుడు తాగునీళ్లు ఇవ్వలేని పరిస్థితి. ఉత్తమ్ సాగు నీళ్ల మంత్రి కాదు.. కన్నీళ్ల మంత్రి అయ్యారు. ఉత్తమ్ నియోజవర్గం లోనే రైతులు సాగునీళ్ళు రాక కంటతడి పెడుతున్నారు

బడే భాయ్ తో బాగుండి చోటే భాయ్ ఏమి సాధించారు ? కేసీఆర్ మోడీ తో బాగాలేక రాష్ట్రానికి ఏం సాధించలేకపోయారు అని రేవంత్ అన్నారు. ఇపుడు బాగుండి ఏం సాధించారు ? సాగర్ పై 2023 కున్న స్థితిని కొనసాగించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. సాగర్‌ను ఆంధ్రా సీఆర్‌పిఎఫ్ అప్పగించడాన్ని ఆపాలి. నిర్ణయం మార్చుకోకపోతే రైతులు ఎక్కడికక్కడ ఆందోళన బాట పడతారు. కాళేశ్వరం ను ఎండబెట్టి రైతులను ఇబ్బందుల్లోకి నెట్టిన ప్రభుత్వం ఇది. తెలంగాణ రైతాంగాన్ని నీరు గార్చే కుట్రకు రాష్ట్ర ప్రభుత్వం తెర లేపింది. ఏఐని నమ్ముకోవడం కంటే, ఎనుముల ఇంటలిజెన్స్ ను వాడుకుంటే రేవంత్ కు మంచిది. ఏ ఐ వీడియో ల పేరు తో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ సీ యూ వాస్తవాలను దాచే ప్రయత్నం చేస్తోంది. కేసులకు భయపడే పార్టీ బీ ఆర్ ఎస్ ది కాదు. కోర్టులంటే ఈ సీఎం కు లెక్కలేదు. బీ ఆర్ ఎస్ కార్యకర్తలపై ఇక్కడి పోలీసులతో కాకుంటే సీఐఏ ,మొసాద్ సంస్థలతో విచారణ జరిపించుకున్నా అభ్యంతరం లేదు.

మంత్రివర్గ విస్తరణ జరిగితే తన పదవికి ముప్పు అని రేవంత్ రెడ్డే దాన్ని ఆపుతున్నారు. ఎలాగూ కాంగ్రెస్ మళ్ళీ రాష్ట్రం అధికారం లోకి వచ్చేది లేదు అని కాంగ్రెస్ వాళ్ళే అంటున్నారు. విద్యా శాఖను సమర్ధంగా నిర్వహించలేని అసమర్ధుడు రేవంత్ రెడ్డి. సోయి లేక పాలన చేతగాక, గురుకులాల్లో విద్యార్థుల మరణాలకు రేవంత్ కారణమవుతున్నారు

ప్రెస్ మీట్ లో మాజీ ఎంపీ లింగయ్య యాదవ్ ,ఒంటెద్దు నరసింహ రెడ్డి ,కె .కిషోర్ గౌడ్ ,తుంగ బాలు పాల్గొన్నారు.

# తెలంగాణలో కమలం పార్టీని అడుగుపెట్టనివ్వను

(మొదటి పేజీ తరువాయి)

కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. కుల గణన, రైతు రుణ మాఫీ, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళల సంక్షేమంపై ఆయన వాగ్దానాలు చేశారు. పాదయాత్రలో భాగంగా తెలం గాణకు వచ్చినప్పుడు కుల గణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి రాహుల్ గాంధీ హామీలు ఇచ్చారు. రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే 25 లక్షల కుటుంబాలకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం తెలంగాణలో కుల గణన చేసి చూపించాం.

**మొదటి పేజీ తరువాయి..**

కుల గణనపై రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడాతారనే భయంతో, ఆయనకు లోక్‌సభలో మోదీ మైక్ ఇవ్వ లేదు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదకొండు సంవత్సరాలు దాటిపోయింది.. ఈ లెక్కన 20 కోట్లకు పైగా ఉద్యోగాలు ఇవ్వాలి. మోదీ, అమిత్ షాకు ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయి. ప్రతి ఏటా 2 కోట్ల యువకులకు ఉద్యోగాలు రాలేదు.

దేశంలోని మూలమూలన ఉన్న గాంధేయవాదులు మోదీ వ్యతిరేక పోరాటంలో రాహుల్‌గాంధీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నా. గాంధీ ఆలోచనధారతో ఉన్న మనమంతా గాడ్సే వారసులను, మోదీని ఓడించాలి. రైతులు, యువత, మహిళల కోసం సీడబ్ల్యూసీలో సాగిన చర్చలపై ఆశతో నేను ఇక్కడి నుంచి వెనక్కు వెళుతున్నా.

తెలంగాణలో మేం బీజేపీకి అవకాశం ఇవ్వం. గుజరాత్ గడ్డపై నుంచి నేను చెబుతున్నా. మేం నిజాం ప్రభుత్వం కింద ఉన్నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో మాకు స్వాతంత్ర్యం వచ్చింది. అందుకే గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో మా తెలంగాణ ప్రజలకు సంబంధం ఉంది.

మాకు స్వాతంత్ర్యం ప్రసాదించిన వల్లభాయ్ పటేల్‌తో మాకు హృదయపూర్వకమైన బంధం ఉంది. మాకు స్వాతంత్ర్యం వల్లభాయ్ పటేల్ ఇచ్చారు. తెలంగాణను మాకు సోనియా గాంధీ అందించింది. వల్లభాయ్ పటేల్ భూమి నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. సోనియా గాంధీ నాయకత్వంలో మేం బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వం. బీజేపీని అడ్డుకుంటాం. వారిని ఎవరూ క్షమించరు.

గాంధీజీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దండి సత్యాగ్రహంతో పాటు 30 ఏళ్ల పాటు అనేక పోరాటాలు చేశారు. కానీ బ్రిటిష్‌వాళ్లు ఎప్పుడూ గాంధీజీ మీద లాఠీ ప్రయోగం చేయలేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నెలల్లోనే గాడ్సే వారసులు గాంధీజీపై తుటా పేల్చి ఆయనను హత్య చేశారు.

బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులు. బ్రిటిషర్లను దేశం నుంచి తరిమికొట్టినట్లే రాహుల్ గాంధీ నాయకత్వంలో మనమంతా బీజేపీని దేశం నుంచి తరిమికొట్టాలి. మోదీకి వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలి.

తెలంగాణలో బీజేపీని అడ్డుకునేందుకు, ఓడించేందుకు మేం ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాన్ని తీసుకొని వెళుతున్నాం. రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులుఇక్కడి నుంచి తీసుకొని వెళ్లాలని నా విజ్ఞప్తి.

# దేశానికి తెలంగాణ దారి చూపింది

- **రేవంత్ బీసీ బిల్లు కేంద్రానికి పంపించారు**
- **అయినా కేంద్రం చర్యలేవీ?**
- **వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛపై దాడి**
- **దేశాన్ని ఎక్స్‌రే తీయాలి**
- **అహ్మదాబాద్ ఏఐసీసీ సమావేశంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**

**అహ్మదాబాద్:** బీసీల రిజర్వేషన్లను పెంచుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి బిల్లు చినప్పటికీ, కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమ ర్శించారు. తెలంగాణలో కులగణన విజయవంతంగా నిర్వహించారని, దీని ఆధారంగా రిజర్వేషన్లు పెంచే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.

తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉంటే, సంపద మాత్రం వారి చేతిలో లేదని అన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరితే తిరస్కరించారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛపై దాడి అని విమర్శించారు. చనిపోయాక తన గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసర మని, తాను అనుకున్న పనులు పూర్తిచేశాక ప్రజలు తనను మరిచి పోయినా ఫర్వాలేదని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అక్రమాల ద్వారా గెలిచిందని ఆరెస్సెస్, బీజేపీ నిత్యం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు.

అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో ఆయన మాట్లా డుతూ, దేశ సమస్యలు తీర్చాలంటే దేశాన్ని ఎక్స్‌రే తీయాలని అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు కేంద్రం సిద్ధంగా లేదని ఆరోపించారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంత ఉందో తెలుస్తుందని, ఈ విషయంలో దేశానికి తెలంగాణ దారి చూపిందని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే నిబంధనను తొలగిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారని, రాహుల్ గాంధీ వాటిని కేవలం ఇద్దరు వ్యాపారవేత్తలకే అప్పగిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

# సాగర్ సెక్యూరిటీ నుంచి తెలంగాణ ఔట్

- **విశాఖ సిఆర్‌పిఎఫ్ బెటాలియన్‌కు డ్యామ్ భద్రత**
- **బాధ్యతల అప్పగింత రిలీవ్ అయిన ములుగు సిఆర్‌పిఎఫ్ బలగాలు**
- **ఇక ప్రాజెక్టు అంతా ఆంధ్ర చేతుల్లోకే**
- **కెఆర్‌ఎంబి నిర్ణయమంటున్న అధికారులు**
- **జలవివాదం సమసిపోక ముందే రిలీవ్ చేయడంపై మండిపడుతున్న తెలంగాణవాదులు**
- **ఇప్పటికే వాటాకు మించి నీళ్లు వాడుకుంటున్న ఎపి**



**నల్లగొండ, ఏప్రిల్ 9 (వార్త వేదిక సూర్య):** బహుళార్థసార్థక ప్రాజెక్టు నాగార్జునసాగర్.. తెలంగాణలోని హైదరాబాద్ జంట నగరాలు, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు తాగునీరు.. పాత నల్లగొం డ, ఖమ్మం జిల్లాలు.. అటు ఆంధ్రప్రదేశ్‌కు సా గు, తాగునీటిని అందించే ప్రాజెక్టు. ఈ డ్యాం కు ఇరువైపులా పటిష్టమైన సాయుధ బలగాల తో ఇటు తెలంగాణ.. అటు ఆంధ్ర పోలీసుల తో పాటు సిఆర్‌పిఎఫ్ కేంద్ర బలగాలు పహా రా కాస్తుండేవి. గట్టి నిఘాతో భద్రతను కట్టుది ట్టం చేశారు.కృష్ణానది పరివాహక ప్రాంతమం తా తెలంగాణలోనే ఉండటంతో సాగర్ భద్రత తెలంగాణలో చేతిలో ఉండేది. కానీసాగర్‌లో జలవివాదం జరిగి ఆంధ్ర పోలీసులు కూడా అక్కడ తిష్టవేశారు. ఈ పరిస్థితి కొంతకాలంగా సాగుతోంది. అయితే ఉన్నట్టుండి తెలంగాణ వైపు ఉన్న కేంద్ర సిఆర్‌పిఎఫ్ బలగాలను ఉపసంహరింపజేశారు. అక్కడ నుండి తెలంగాణలోని ములుగు బెటాలియన్‌కు చెందిన సిఆర్‌పిఎఫ్ బలగాలను రిలీవ్ చేశారు. ఇప్పు డు సాగర్ డ్యాం భద్రత అంతా ఆంధ్ర చేతిలో కి వెళ్ళిపోయింది. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం నీటి కేటాయింపుల కంటే ఎక్కువగా వాడుకుంటుండటం.. ఎప్పుడూ నీటి పంపిణీపై జలవివాదం కొనసాగుతూనే ఉంది. జలవివాదం సమసి పోకముందే సాగర్ డ్యాం భద్రత నుండి తెలంగాణ సిఆర్‌పిఎఫ్ బలగాలను పంపించేయడంతో తెలంగాణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కృష్ణానది యాజమాన్య బోర్డు (కెఆర్‌ఎంబి) నిర్ణయమని అధికారులు చెబుతున్నప్పటికీ.. ఏంజరుగుతుందోననే ఆందోళన అధికారుల్లో కనిపిస్తోంది.

### భూటాన్, పాకిస్తాన్, శ్రీలంకలో కంటే
# ఇండియాలోనే పెట్రో రేట్లు ఎక్కువ

(మొదటి పేజీ తరువాయి)

ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించు కోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయా లన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయా లని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహ కార ఫెడర లిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన సమయం కేంద్రప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలన్నారు.

### మహిళలకు రుణం ఇవ్వడానికి
# బీజేపీకి మనసురాదా?

(మొదటి పేజీ తరువాయి)

అబద్ధం చెప్పలేదని, మహిళా సంఘాలకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామనే చెప్పామని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ 20 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్నట్లు అబద్దాలు చెబుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రూ 5 లక్షల మేరనే వడ్డీ లేని రుణాలు ఇస్తున్నదని, కానీ అబద్దాలు చెప్పి మహిళలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నదని ధ్వజమెత్తారు.రాష్ట్రాలు ఏ చిన్న పని చేసినా కేంద్ర ప్రభుత్వం తమ భాగస్వామ్యం కూడా ఉందని చెప్పుకుంటుందని, ప్రతీ చిన్న పనికి నిధులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం మహిళలకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని నిందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రూ 5 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రూ. 15 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బ్యాంకులకు రుణాలు ఎగవేసి లూటీ చేసే పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు రూ 16.5 లక్షల మేర రుణాలను కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందని, కానీ మహిళలకు మాత్రం రుణాలు ఇవ్వడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మనసు రాక పోవడం శోచనీయమని అన్నారు. నిజంగా మహి ళల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రకటిం చాలని సూచించారు. మహిళల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం గ్యాసు ధరను రూ 50 పెంచి గుదిబండను మోపిందని మండిపడ్డారు. అంతర్జాతీయంగా ధరలు తగ్గుతుంటే ఇక్కడ పెంచడమేంటని నిలదీశారు. ఎందుకు పెంచుతున్నారని ప్రశ్నిస్తే ప్రధాని మోదీ ఇంత గొప్పోడు అంత గొప్పోడు అని బీజేపీ నాయకులు అంటున్నారని, ఇలా ఇష్టమున్నట్లు ధరలు పెంచితే మోదీ ఎంత గొప్ప వ్యక్తి మాకేంటి అని అన్నారు. ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రూప్ సింగ్, జాగృతి నాయకులు మర్రిపల్లి మాధవి మరియు పెద్దయెత్తున మహిళలు పాల్గొన్నారు.

# చలి వేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- చిట్యాల తాసిల్దార్ కృష్ణ నాయక్**

**చిట్యాల రూరల్,ఏప్రిల్ 9(వార్త వేదిక సూర్య):** చిట్యాల మండలం ఏలికట్టె గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్ర కేంద్రాన్ని చిట్యాల మండలం ఎమ్మార్వో కృష్ణ నాయక్. చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలి వెంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.
ఎండ కాలంలో తగిన మోతాదులో ఎప్పటికప్పుడు నీరు తాగాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీరు అధికంగా తాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ ఎల్లయ్య మాజీ ఉప సర్పంచ్ సాగర్ యాదయ్య మాజీ వార్డ్ నెంబర్ ఉయ్యాల పెంటయ్య చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు బద్దుల మహేష్ యాదవ్ , రాము , బద్రి నరసింహ , ఆవుల కిష్టయ్య , సైదులు , అధికారులు , నాయకులు , కార్యకర్తలు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

అవలంబిస్తున్నాయని, వెంటనే ప్రస్తుత ప్రభుత్వం దీనిపై స్పందించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. గత కొంతకాలంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులు కార్పొరేట్ వైద్య శాలల్లో పనిచేయటం లేదని, ఈహెచ్ఎస్ తోపాటు జెహెచ్ఎస్ కూడా అన్ని ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కార్డులను తగ్గించే దిశగా ఆలోచనలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇదే జరుగుతే ఆందోళన బాట తప్పదని ఆయన హెచ్చరించారు.

టీ యూ డబ్ల్యూ జే ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పడి మే 31 కి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా రజితోత్సవాలు జరుపుకునే దిశగా సంఘం ఆలోచిస్తుందని, అన్ని జిల్లా బాధ్యులకు చర్చించి నిర్ణయాన్ని వెల్లడిస్తామని తెలిపారు.

ఈ మధ్యకాలంలో చత్తీస్ ఘడ్ లాంటి రాష్ట్రంలో జర్నలిస్టులో పెన్షన్ విధానాన్ని పెంచి మరి అమలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ విధానాన్ని అందుబాటులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో టి యూ డబ్ల్యూ జే రాష్ట్ర కోశాధికారి పి. యోగానంద్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, రాష్ట్ర నాయకురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా టీయూ డబ్ల్యూజే నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన కమిటీ: అధ్యక్షులుగా: సిహెచ్ రాకేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం. మల్లేష్, వి అజయ్, సువర్ణలు, ప్రధాన కార్యదర్శిగా: ఎస్ సోమేశ్వర్, సంయుక్త దర్శులుగా రమేష్, ఆర్ ప్రవీణ్ కుమార్, కార్య నిర్వాహక కార్య దర్శులుగా ఎస్ వెంకట్, ఆర్ వెంకట్, కోశాధికారిగా వి. బాపూరావు, కార్యవర్గ సభ్యులుగా ఎస్ సంతోష్‌లు ఎన్నికయ్యారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శిగా, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జిగా నవీన్ కుమార్ యూరాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ప్రకటించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరుకావాలని మందకృష్ణ మాదిగకు ఆహ్వానం

గండిపేట్(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 14వ తేదీన 134వ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయనకు ఆహ్వానపత్రిక అందజేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్‌దాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహ్మామాదిగ, మద్దిలేటి మాదిగ, గడ్డం సామెల్‌మాదిగ, గోల్కొండ రాజ్‌కుమార్, పంబాల రాజు, గోల్కొండ లేవిరాజ్, ఎడ్లకాడి చంద్రశేఖర్, కవ్వగూడెం గౌతమ్, జనార్ధన్, బర్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్‌గౌడ్**

గండిపేట్(వార్త వేదిక సూర్య): అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్ అన్నారు. 18వ డివిజన్‌లోని ఓంనగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కాంట్రాక్టర్, కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ



నాణ్యత ప్రమాణాలు పాటిస్తు అభివృద్ధి పనులను నిర్వహించాలన్నారు. సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేసి అందించాలి

**-బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర**

గండిపేట్, (వార్త వేదిక సూర్య) : ప్రజలు తడిపొడి చెత్తను వేరు చేసి అందించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ కేకే ఫేస్ 2 లో ఇంట్లో నుంచి వచ్చే రోజు వారి




చెత్తను, తడి చెత్త పొడి చెత్త, హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ లో చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రజలసహకారంతోనే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు. అనంతరం రెండవ డివిజన్ లోని గాయత్రి నగర్ కాలనీలో స్వీపింగ్, నాల్గవ డివిజన్ లోని మాధవి నగర్ కాలనీలో డోర్ టు డోర్ చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు రామంజులు, రాము తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ డివిజన్ క్రీయాశీల సభ్యుల సమావేశం

గండిపేట్(వార్త వేదిక సూర్య): అత్తాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ క్రీయాశీల సభ్యుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు సులిగే వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్‌లు హజరైయ్యారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గావ్ ఛలో గర్ ఛలో అనే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అదే విధంగా దేవాలయాలు, బడులు స్వచ్ఛ భారత్ చేయాలని కోరుతూ చెప్పారు. ఈ కార్యక్రమంలో అంజన్‌కుమార్, మల్లారెడ్డి, వై.శ్రీధర్, ఎం.కొమురయ్య, డివిజన్ కార్పొరేటర్ సంగీతగౌరీశంకర్, కె.సుధాకర్, ఆర్.రాజశేఖర్, ఎన్.రమేష్, జయానంద్‌రెడ్డి, విజయ్‌కుమార్, బాల్‌రెడ్డి, కిరణ్, కిట్టు, జగన్, వెంకట్‌రెడ్డి, శశికాంత్‌శర్మ, విజయ, స్వామి, ముఖేష్, రాజుపైల్వాన్, సరితారెడ్డి, గాయత్రి, అనురాధా, విజయశేఖర్‌శెట్టి, విశాల్‌శర్మ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- ఏ హెచ్ టి యు ఎస్సై రాములు నాయక్**

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 09(వార్త వేదిక సూర్య):** మహిళలు కొత్తగా పొందుపర్చిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రాచకొండ ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ ఎస్ఐలు కే. రాములు నాయక్, జి. వెంకటశ్రీనులు అన్నారు. మహిళలు ఒంటరిగా ఆటోలలో, బస్సు లలో ప్రయాణిస్తున్నపుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే డయల్ 100 కు కాల్ చేయాలని వారు సూచించారు. రాచకొండ పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం ఎల్ బినగర్ ఎస్ ఓ టి ఇంచార్జ్ అడిషనల్ డిసిపి యండి షాకీర్ హుసేన్ సూచనల మేరకు ఏహెచ్ టియు ఆధ్వర్యంలో సరూర్ నగర్ లోని వివేకానంద ఇన్స్ ట్యూట్ లో విద్యార్థులకు బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఎస్ఐ అనురాధతో కలిసి బాలబాలికలను అవగాహన కల్పించారు. బాల కార్మికులు, నిర్బంధ కార్మికులు, బాలికలు, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, బలవంతపు వ్యభిచారం, ఇతర దేశాలకు అమ్మేయడం, యాచన,




యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్ ప్రయాణంలో టి సేఫ్ అప్లికేషన్, రోడ్డుభద్రత, డ్రగ్స్, ఈవ్ టిజింగ్, కొత్త చట్టాలు బిఎన్ఎస్, బిఎన్ఎస్ఎస్, బిఎస్ఏలపై అవగాహన కల్పించారు.

మహిళలు పలు జాగ్రతలు పాటించి ధ్యైర్యంగా ముందుకు సాగి ఎట్టి పరిస్థితులలోను ఎవరికి భయపడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు.

సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురయితే సైబర్ క్రైమ్స్ డయల్-1930, ఉమెన్ హెల్ప్ లైన్-1091, 181, చైల్డ్ హెల్ప్ లైన్-1098/112, డయల్-100, రోడ్ సేఫ్టీ ముందు జాగ్రత్త చర్యలపై వివరించారు.

# సూర్యనగర్ కాలనీలో నూతన సీ.సీ.కెమెరాను ప్రారంభించిన ఎమ్మెల్యే

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

ఎల్ బి నగర్,ఏప్రిల్ 09 (వార్త వేదిక సూర్య): హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీవాసులు దాదాపు మూడు లక్షల రూపాయల వ్యయంతో తమ స్వంత నిధులచే ఏర్పాటు చేసుకున్న సీ.సీ.కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క అభివృద్ధి విషయంలో ప్రభుత్వం మీద ఆధారపడకుండా తమ స్వంత నిధులతో సీ.సీ.కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం నిజంగా గర్వించదగ్గ విషయం అని తెలిపారు.నేర రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా కర్తవ్యం అందుకు అనుగుణంగా నియోజక వర్గంలో దశలవారీగా సీ.సీ.కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే సీ.సీ.కెమెరాల గురించి కూడా ప్రజల్లో అవగహన కల్పించడం జరిగింది అని తెలిపారు.

తప్పు చేయాలంటే దొంగలు బయపడే రోజులు వచ్చాయి అని తెలిపారు.రాబోయే రోజుల్లో అన్ని కాలనీల యందు ప్రజలు తమ వంతు విధిగా సీ.సీ.కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.రాబోయే రోజుల్లో అన్ని కాలనీల యందు



సీ.సీ.కెమెరాలు బిగించిన అనంతరం నేరాలు(దొంగతనం,చైన్ స్నాచింగ్స్,దోపిడీలు)లాంటివి పూర్తి స్థాయిలో అరికట్టవచ్చు అని తెలిపారు.ఒక్క సీ.సీ.కెమెరా వందమంది పోలీసులతో సమానం అని తెలిపారు.

ఒకవేళ నేరం జరిగితే కూడా ఆ నేరం చేసిన వారిని గంటల వ్యవధిలో పోలీసులు పట్టుకోవడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే గొడవకు సంబంధం లేని వ్యక్తులు కూడా సీ.సీ.కెమెరాల ద్వారా చూసి అమాయక ప్రజలను కుడా కాపాడుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ భా రస పార్టీ అధ్యక్షులు



చెన్నగొని శ్రీధర్ గౌడ్, మల్లేష్ ముదిరాజ్, భాస్కర్ సాగర్, కాలనీ అధ్యక్షులు ఆనంతుల వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, ఉపాదక్షులు సంజీవరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి రాజేందర్ రెడ్డి, సభ్యులు శంకరయ్య గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, స్వామి గౌడ్ మరియు నాయకులు లక్ష్మణ్, ఇంద్రకరణ్ రెడ్డి, రాకేశ్, మనోజ్, విష్ణు, నగేష్, పరమేష్, శ్రీరాములు, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు

మైలర్‌దేవ్‌పల్లి 09 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య): రాజేంద్రనగర్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యా నిబంధనలకు విరుద్ధంగా నడపబడుతున్నాయని గుర్తించిన అధికారులు, ఈ తరహా చర్యలు తీసుకుంటున్న పాఠశాల యజమానులపై కఠిన చర్యలు తీసుకునే ప్రస్తావన ఉన్నారు. కొన్ని పాఠశాలలు తమ పేరు చివర తోకలను చేర్చుకుని, అవి ఉన్నత స్థాయి పాఠశాలలు అని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని అధికారులు తెలిపారు.

అలాంటి పాఠశాలలు వెంటనే ఆ తోకలను తొలగించాలని



సూచించారు. అలాగే, కొందరు సి బి ఎస్ ఈ పాఠ్యకోర్సు పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వారు వెల్లడించారు. ఈ పాఠశాలలు తమ బోర్డులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ మండలంలో సీబీ ఎస్ ఈ అనుమతులు ఉన్న పాఠశాలలు 11 మాత్రమే. అవి: 1. భారతీయ విద్యా భావన్ 2. మహేష్ విద్యాలయం 3. గ్రీన్విచ్ అకాడమీ 4. ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ 5. సోలిటేట్ స్కూల్ 6. బ్రిగేడ్ హై స్కూల్ 7. ఎడిఫై స్కూల్ 8. గేట్వే 9. లోటస్ నేషనల్ స్కూల్ 10. ఒలివ్ మౌంట్ స్కూల్ 11. కేంద్రీయ విద్యాలయం మిగిలిన పాఠశాలలు స్టేట్ సిలబస్ పాఠశాలలు కావు. అందుచేత తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి, అనుమతులు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్చవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో, ఏ పాఠశాలల్లో కూడా స్టేషనరీ ఐటమ్స్ అమ్మకానికి అనుమతి లేదని కూడా గుర్తు చేశారు.

### పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు
# పౌష్టికాహారాన్ని అందించాలి :సీడీపీఓ కవిత


మైలర్‌దేవ్‌పల్లి 09 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య): పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని సీడీపీఓ కవిత పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్, శెర్లింగపల్లి ప్రాజెక్టు మైలర్ దేవ్ పల్లి సెక్టార్ లక్ష్మి గూడ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ కవిత, సూపర్వైజర్ పద్మజా హాజరయ్యారు. ఈ సందర్భంగా, సీడీపీఓ కవిత మాట్లాడుతూ, “బిడ్డ జీవితంలో 1000 రోజుల వ్యవధి జీవితకాల ఆరోగ్యానికి, అభివృద్ధికి పునాది. గర్భం ధరించిన రోజు నుండి, బిడ్డ రెండేళ్ల వరకు గడిచే దశ అతని భవిష్యత్తును నిర్ణయిస్తుంది” అని తెలిపారు. గర్భిణీ దశలో గర్భిణీలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, అందులో పాలు, గుడ్లు,




ఆకు కూరలు, మాంసకృత్తులు, పప్పుదినుసులు, ఐరన్ మాత్రలు, విటమిన్లు, ప్రోటీన్స్ ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

అలాగే, గర్భిణీలు తమ బరువు మరియు ఎత్తు గురించి కూడా మంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని అన్నారు. సూపర్వైజర్ పద్మజా మాట్లాడుతూ, “వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి. నిర్ణీత సమయానికి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం” అని గర్భిణీలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ, అంగన్వాడీ టీచర్లు వినోద, చంద్రకళ, సాయి ప్రసన్న, ఆశవర్కర్ అశ్విని, హెల్పేర్లు అలివేలు, ఉమా, డివిజన్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.







# మైలర్‌దేవ్‌పల్లి డివిజన్‌లో క్రియాశీలక సభ్యుల సమావేశం

**- శ్రీరాములు యాదవ్ పార్టీ బలోపేతానికి పిలుపు”**

మైలర్‌దేవ్‌పల్లి 09 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యుల సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందేలా శ్రీరాములు యాదవ్ పాల్గొన్ని ఈ సమావేశంలో డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సోదరీమణులు కూడా పాల్గొని, పార్టీ బలోపేతానికి అనేక అంశాలపై చర్చించారు. మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందేలా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ, “మన పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళా సోదరీమణులు అన్నీ




పార్టీ విజయానికి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సమావేశం ద్వారా మన పటిష్టమైన వృద్ధికి మరింత ఊతం ఇచ్చే అవకాశం వచ్చింది. ప్రతి ఒక్కరినీ కలిపి, ఒకే లక్ష్యంతో ముందుకు సాగడమే మన విజయానికి ఆధారంగా ఉంటుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆడికే మహేందర్, వార్డ్ మెంబెర్ బుచ్చి రెడ్డి, సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్, జగన్, సి హెచ్ వెంకట రమణ, నర్సింహా రెడ్డి, వల్లూరి శ్రీనివాస్, వినయ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజ్ కుమార్, బొల్ల రామకృష్ణ, శ్రవణ్ కుమార్, మన్మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గూడూరి అంజి, రవి, మహిళా నాయకురాలు ఉడుత లక్ష్మి, అరుణ్ సచిన్, షిండే, శంకర్ రెడ్డి, బండి నరోత్తం రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోరుతూ

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపు



భువనగిరి/వార్తా వేధిక సూర్య: భారతదేశంలో ఉద్యోగ, కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం రోజున సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని దుంపల మల్లారెడ్డి భవనంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన జిల్లా వర్క్ షాప్ జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు, కల్లూరి మల్లేశం లు మాట్లాడుతూ

ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కనీస వేతనాలు చట్టం, ఉద్యోగ భద్రత చట్టం, 8 గంటల పని విధానం ,సంఘం పెట్టుకునే హక్కు ,సంఘటితంగా పోరాడే హక్కు సమ్మె హక్కు తదితర అనేక చట్టాలన్నీ లేబర్ కోళ్లతో ఆవిరి అయిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.బడాపెట్టుబడుదారులకు ,యజమానులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్ లు వెనక్కి తీసుకునేదాకా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

సంపన్న వర్గాల ఆస్తులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఉన్నారు. ఈ విషయం పోర్బ్స్,హురున్ సంస్థల ప్రకటించిన ప్రపంచ ధనవంతుల జాబితాను చూస్తే అర్థమవుతుందని తెలిపారు.

దేశ సంపదనంతా బడా బాబులకు బడా పారిశ్రామికవేత్తలకు అప్పచెప్పేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు.గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు ఎన్ పీ ఏ పేరుతో మాఫీ చేశారని గుర్తుచేశారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయని, ప్రజల ఆదాయాలు పెరగడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఆకలితో అలమటించే జనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 11 జాతీయ కార్మిక సంఘాలు మే 20న జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని , ప్రైవేటీకరణ విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మత, విభజన రాజకీయాలు ఊపందుకున్నాయని దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని విమర్శించారు. దేశ ఐక్యత కోసం, సమగ్రత కోసం కార్మిక వర్గం కులం మతం ప్రాంతాలను పక్కకు పెట్టి ఐక్యంగా ముందుకు రావాలని , మే 20 న జరిగే దేశవ్యాపితంగా కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ జిల్లా వర్క్ షాప్ లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా , గొరిగే సోములు ,జిల్లా సహాయకార్యదర్శులు మాయ కృష్ణ , సుబ్బురు సత్యనారాయణ , సిలివేరు రమాకుమారి, గడ్డం ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం , పోతరాజు జహంగీర్ , పైళ్ల గణపతిరెడ్డి , పొట్ట యాదమ్మ , మంచాల మధు , దేవేందర్ రెడ్డి , జిల్లా నాయకులు చెక్క రమేష్ , తూటి వెంకటేశం , సంగి రాజు , కృష్ణ , వెంకటేష్ , మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌నీ గజమాలతో సత్కరిస్తున్న తుర్కకాశ కార్మిక సంఘం నాయకులు



నారాయణపురం ఏప్రిల్ 09(వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ నీ హైదరబాద్ లోని వారి నివాసంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల తుర్కకాశ కార్మిక సంఘం కమిటీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి గజ మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం తుర్క కాశ కార్మికులు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తుర్క కాశ కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించి కార్మికులను గుర్తించి బండలు కొట్టుకుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న తుర్కా కాశ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ని కోరుతూ రాబోయే రోజుల్లో తమ గొంతు చట్ట సభలలో మా కార్మికులు పడే కష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి గట్టిగా వినిపించి తుర్క కాశ కార్మికులు బండలు కొట్టే సమయంలో ప్రమాదం జరిగినప్పుడు ఎక్స్ గ్రేషియా కల్పించాలి అని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలి అని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో త్వరలో ఏర్పడే మంత్రివర్గ విస్తరణలో మీకు తప్పకుండా మంత్రి పదవి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ రాష్ట్ర మంత్రివర్గంలో ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి చోటు కల్పించి మైనార్టీ వర్గాలకు న్యాయం చేకూర్చాలని కోరడం జరిగింది.ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కార్మికుల నాయకులతో మాట్లాడుతూ తుర్క కాశ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి చట్టసభలలో కార్మికుల సమస్యల పై నా గొంతు కార్మికుల పక్షాన వినిపించి కార్మికులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకునే విధంగా కృషి చేస్తానని తెలియపరచారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తుర్క కాశ కార్మిక సంఘం అన్ని జిల్లాల కమిటీల అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ పెంపు నిరసిస్తూ

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం



మోత్కూరు, ఏప్రిల్ 09 (వార్త వేదిక సూర్య): పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని ఏ.పి.ఐ. డి.సి.మాజీ డైరెక్టర్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జుం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నాడు వంట గ్యాస్ ధర 50 రూపాయలను కేంద్ర ప్రభుత్వం పెంచడాన్ని నిరసిస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోత్కూరు లోని (శ్రీకాంత్ చేరువుకట్ట) చౌరస్తా వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ సంపన్నులకు రాయితీలు ఇస్తూ ..పేదల ప్రజలపై ఇప్పటికే జిఎస్టి పేరుతో పన్నులు వసూలు చేస్తుందని ఆరోపించారు.

ఒక ఒకపక్క దేశ ప్రజలు బాగుండాలంటూనే మరో ప్రక్క సామాన్య ప్రజలపై వంట గ్యాస్ ధర 50 రూపాయలు పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు ఇప్పటికైనా పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని,, లేనియెడల దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాసరెడ్డి, గుండు శ్రీను నేత, పాలోజు శేఖరచారి, బందెల రవి, సుంకిశాల అనిల్, కూరెళ్ళ శ్రీరాములు, బుర్ర యాదయ్య, గొలుసుల దుర్గయ్య, కురుమిళ్ళ ప్రమీల, అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, అన్నెపు నరసింహ లింకల వేణు, ఎర్రబెల్లి యాదయ్య, లోడే రాజు, బుర్ర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబేదుల్ల కొత్వాల్‌ను కలిసిన తుర్కకాశ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

నారాయణపురం, ఏప్రిల్ 09(వార్తా వేదిక సూర్య): తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం అనేది అన్ని రంగాల్లో వెనుకబడిన తుర్క కాశ వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ఒక సంఘం.తుర్క కాశ కార్మికుల హక్కుల కోసం పోరాటమే వారి ధ్యేయంగా పని చేస్తుంది అని తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ అన్నారు.ఈరోజు హైదారాబాద్ హజ్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్ మరియు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ నీ తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ ఆధ్వర్యంలో తెలంగాణ లోని అన్ని జిల్లా కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ (పత్తర్ పోడ్)లు గా పిలువబడే కార్మికుల సమస్యలు వారు పడే కష్టాల గురించి వివరించారు.ఎండ వేడికి తట్టుకొని బండలు కొట్టుకుంటూ జీవన విధానాన్ని కొనసాగిస్తూ బండలు కొట్టే సమయంలో చేతులు,కాళ్ళు విరిగి తీవ్ర గాయాల పాలైన కుటుంబ పోషణ కోసం వేరే దారి లేక అల్లాడుతు కుటుంబాన్ని పోషిస్తున్నారు అని భావోద్వేగానికి గురై వారి కష్టాలను చూసి వారికి తగిన న్యాయం చేయాలని ఆయన అన్నారు.వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మా కార్మికుల సమస్యలు తీసుకెళ్లి మా సమస్యలకు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలి అని అలాగే తుర్క కాశ కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి అని విజ్ఞప్తి చేశారు.తుర్క కాశ కార్మికుల సమస్యలు విన్న తర్వాత తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్,ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ తుర్క కాశ కార్మికుల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంచార జాతుల కార్మికుల కోసం 5 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది వారు తెలిపారు. ఈ నిధులతో రాష్ట్రంలోని తుర్క కాశ కార్మిక కుటుంబానికి మొదటి ప్రాధాన్యత గా అందచేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వ ఆశయం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తుర్క కాశ కార్మికులను మరింత ఆదరించి అక్కున చేర్చుకోటుంది అని కార్మిక జీవనమే సమాజహితంగా బతికిన కులాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తూ బాటలు వేస్తుందని తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలకు పెద్ద పీట వేసినట్టే తుర్క కాశ కార్మికులకు వారి ఆశలకు పెద్ద పీట వేస్తుదని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తుర్క కాశ కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కారం అవుతుందని వారు అన్నారు.




అనంతరం కార్మికుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు ప్రభుతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర తుర్క కాషా కార్మిక సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుర్క కాశ రాష్ట్ర కమిటీ నాయకులు షేక్ కరీం, అన్ని జిల్లాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.




## నాగార్జున స్కూల్ కరస్పాండెంట్

# నాగరాజుకు డాక్టరేట్



రామన్నపేట, ఏప్రిల్ 09(వార్తా వేదిక సూర్య): హిందీ దళిత్ కహానియో మే ఛత్రిత్ దళిత్ జీవన్ కా యతార్థ్ (1980 -2010 )కే సందర్బ్ మే.అను అంశం పై హిందీ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ మాయాదేవి వాగ్మారే మార్గదర్శకంలో పరిశోధన పూర్తి చేసినందుకు నాగార్జున స్కూల్ కరెస్పాండెంట్ నాగరాజు నకిరేకంటి కు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది.వ్యవసాయ ఆధారిత కుటుంబనేపథ్యంలో నాన్నకు చేదోడుగా ఉంటూ స్థానికంగా పాఠశాల విద్యాభ్యాసం మొదలుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట లో డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువులపై ఆసక్తితో పీజీ కాలేజ్ సికింద్రాబాద్,ఓయూలో ఎం.ఏ హిందీ పూర్తి చేసి పిహెచ్.డి లో సీట్ పొందడం జరిగింది.యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా సామాజిక న్యాయ పోరాట ఉద్యమాల్లో,మలిదశ తెలంగాణ సాధన ఉద్యమం వంటి సుదీర్ఘ పోరాటాల్లో చురుకైన భాగస్వామిగా విద్యార్థి రాజకీయాల్లో ముందుంటూనే పరిశోధన కొనసాగించారన్నారు.కుటుంబ సభ్యుల ప్రోత్సాహం,మిత్రుల సహకారంతో ఊరికి దూరంగా ఉంటూ కష్ట నష్టాలకు నిరుత్సాహపడకుండా,ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పట్టుదలతో శ్రమించి పిహెచ్.డి పూర్తి చేశానన్నారు.స్థానికంగా చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి గాను నాగార్జున స్కూల్ స్థాపించడం జరిగిందన్నారు.పిహెచ్.డి పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.నాగరాజు డాక్టరేట్ పొందిన సందర్భంగా కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు,మిత్రులు హర్షం వ్యక్తంచేశారు.

## సిరిపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రామన్నపేట, ఏప్రిల్ 09(వార్తా వేదిక సూర్య): రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి వలిగొండ-రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి బుధవారం ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు సకాలంలో వడ్ల కొనుగోలు చేయాలని రైతులకు అద నపు ఖర్చులు లేకుండా చూసుకోవా లని, రైతులకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని రైతులు మాచర్ వచ్చే విధంగా వడ్లను చూసుకోవాలని తెలిపినారు



ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్, వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీఖాన్, డి ఎల్ సి ఓ సురేష్, ఏఈఓ శ్రీనివాస్, ఇంచార్జ్ సీఈవో సాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద బోయిన వెంకటేశం, సింగిల్ విండో డైరెక్టర్ పాశం రామ్ రెడ్డి, రైతులు కునూరు ముత్తయ్య, బండ శ్రీనివాస్ రెడ్డి, అంబటి యాదిరెడ్డి, దాడి మల్లారెడ్డి, బడుగు రమేష్, అప్పం లక్ష్మీ నర్సు, కునూరు గణేష్, పున్న వెంకటేశం, కంకల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన నాయకులు

భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 9(వార్త వేదిక సూర్య): జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బుధవారం హైదరాబాదులో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 12న తన కుమార్తె మైత్రి రెడ్డి వివాహానికి హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను ప్రభాకర్ రెడ్డి అందజేశారు . ఆయనతోపాటు మాజీ కౌన్సిలర్ కర్ణాటి రవీందర్, నాయకులు రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 09/04/2025, బుధవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 13,37,470/-**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 47,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,29,600/- |
| కైంకర్యములు | - | 1800/- |
| సుప్రభాతం. | - | 7,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 85,200/- |
| వ్రతాలు | - | 50,400/- |
| వాహన పూజలు | - | 7,600/- |
| VIP దర్శనం | - | 1,05,000/- |
| ప్రచారశాఖ | - | 11,350/- |
| పాతగుట్ట | - | 14,580/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,12,000/- |
| యాదఋషి నిలయం | - | 38,514/- |
| సువర్ణ పుష్పార్చన | - | 40,516/- |
| శివాలయం | - | 3,900/- |
| శాశ్వత పూజలు. | - | 45,000/- |
| పుష్కరణి | - | 600/- |
| ప్రసాదవిక్రయం | - | 5,13,230/- |
| లాకర్స్ | - | 180/- |
| అన్నదానం | - | 23,600/- |
| విమాన గోపురం | - | Nil |
| లీజెస్ | - | 40,000/- |
| ఇతరములు | - | Nil |









# భారత రాజ్యాంగాన్ని కాపాడాలి

## జై బాపు జై భీమ్ జై సంచిదాన్ అభియన్ ర్యాలీలో కాంగ్రెస్ నేతలు

**మోత్కూరు .ఏప్రిల్.09 ( వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా బిజెపి దాని అనుబంధ సంస్థలు దాడులను ప్రజలు తిప్పి కొట్టే విధంగా వ్యూహాత్మకంగా వ్యవహరించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండుగోలు రామచంద్రు గౌడ్, జై బాపు భీమ్ జై సచ్చిదాన్ అభియాన్ మండల కోఆర్డినేటర్ సుంకిశాల అనిల్ పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో జై బాపు, జై భీమ్, జై సంచిదాన్, అభియన్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలో భాగంగా మోత్కూరు పట్టణంలో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాంత్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ , ఎస్.బి.ఐ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



ఇటీవల కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో వాఖ్యలు అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిపెద్ది మల్లారెడ్డి,, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్,, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్. పన్నాల శ్రీనివాసరెడ్డి, ,యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ ,, బొల్లెపల్లి వెంకటయ్య,, గుండు శ్రీను నేత , ,పాలోజు శేఖరా చారి,, ముద్దం జయశ్రీ, ,అన్నెపు పద్మ,, కురుమిళ్ళ ప్రమీల , ,గడ్డం సోమనసయ్య, ,కోమటి జనార్దన్, ,పోలినేని స్వామి రాయుడు ,లెంకల వేణు, ,కారుపోతుల శ్రీనివాస్ ,వనం స్వామి, కూరెళ్ళ కుమారస్వామి, ఎడ్ల భగవంత్ కూరెళ్ళ అంజయ్య ,శ్రీరాములు ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలలో నరేంద్రమోడీ ఫోటో పెట్టాలని తహాశీల్దార్‌కు వినతి

## - భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్

**మోత్కూరు: ఏప్రిల్ 09 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలంలోని ఉన్న అన్ని రేషన్ చౌక దుకాణాలలో భారత ప్రధాని మంత్రి నరేంద్రమోడీ ఫోటోలను పెట్టాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ కోరారు. బుధవారం నాడు ఈ మేరకు తాహాశీల్దార్ కు బా.జ.పా.ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం పేదలకు ఇచ్చే బియ్యం" ను ప్రదాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం " క్రింద రేషన్ కార్డులో పేరున్న ప్రతి లబ్ధిదారునికి ఉచితంగా 5 కిలోలు ఇస్తుందన్నారు. అదే విధంగా ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభంమైనందున మండలంలో రైతులు తమ పండించిన పంటను " ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు" లేకపోవటం వలన మధ్య ధళారీలకు,మిల్లర్స్ కు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందని... తద్వారా రైతులు ఆరుగాలం పండించిన పంటకు త్రీవంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలో ఉన్నా అన్ని గ్రామాలలో యుద్ధ ప్రాతిపదికన ధాన్యం .ఐ.కె.పి. కొనుగోలు ,కేంద్రాలు .ప్రారంభించాలని తహాశీల్దార్ కు ఇచ్చిన వినతిపత్రాన్ని కోరినట్లు మధుసూదన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, మండల ఎస్సీ మోర్చా కొంపల్లి గణేష్, మండల బిజెపి నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, నాయిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలపై పౌరసరఫరా అధికారుల పర్యవేక్షణ చేపట్టాలి

**మోత్కూరు, ఏప్రిల్ 09 ( వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీలో ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్న పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య(క్యాట్కో)రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నాడు ఈ మేరకు తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఇంచార్జి తహశీల్దార్ ఉపేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడున్నా పెట్రోల్ బంకులు తరచుగా అన్ని బంకుల్లో పెట్రోలు డీజిల్ లేకపోవడం వల్ల వాహనదారులు వ్యవసాయ దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని.. ఈ విషయంపై పలుమార్లు పౌరసరపర అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదన్నారు.



అదేవిధంగా గ్యాస్ ఏజెన్సీ ప్రైవేట్ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ గ్యాస్ వినియోగదారులకు బిల్లు ఇవ్వకుండా ఎక్కువ డబ్బు వసూలు చేస్తున్నారని ,.డోర్ డెలివరీ చార్జి తీసుకొని కూడా ఇంటి వద్ద గ్యాస్ సరఫరా చేయడం లేదన్నారు.టీ, టిఫిన్, భోజనం హెూటలల్లో విచ్చలవిడిగా డొమెస్టిక్ సిలిండర్లను బ్లాక్ రేట్లకు అమ్ముతున్నారని ఈ సంస్థలపై పౌరసరఫరాల అధికారుల మామూళ్ల మత్తులో ఉండటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా ప్రజలకు ఇబ్బందుల గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల న్నారు. లేనియెడల వినియోగదారులతో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట వినియోగదారుల సంఘాల సమాఖ్య మండల నాయకులు చేకూరి మల్లేష్ ఉన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు

**భువనగిరి/వార్తా వేధిక సూర్య:**
ఈనెల 11న భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకల పనులను జిల్లా బిసి సంక్షేమ అధికారి యాదయ్య , మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల కమిటీ, బిసి సంఘాల నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని జగదేవ్ పూర్ చౌరస్తాలో గల మహాత్మా జ్యోతిభా పూలే విగ్రహానికి రంగుల పనులను, స్టేజి ఏర్పాట్లను పరిశీలించారు, ట్రాఫిక్ కు ఇబ్బంది జరగకుండా చూడాలని ఆయన కోరారు. ఎండాకాలం కావడంతో టెంట్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, కూలర్లు ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటేష్, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్, కాత్త బాలరాజు, కొత్త నర్సింహా స్వామి,



సిరికొండ శివ కుమార్, చిన్నగారి కృష్ణ, జూకంటి ప్రవీణ్ కుమార్, చొల్లేటి గోవర్ధన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 9(వార్త వేదిక సూర్య):**
కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లిలో బుధవారం నేతాజీ ప్రధాన చౌరస్తా వద్ద గ్యాస్ పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఎన్నికల ముందు బిజెపి నాయకులు పలు వాగ్దానాలు చేశారని ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీలు పెంచి డీజిల్



సిలిండర్లతో నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి , పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ లు మాట్లాడుతూ నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే గ్యాస్ ధరలు పెంచి పేద మధ్యతరగతి పై పెను భారం మోపిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పాలన సామాన్యుడి నడ్డి విరిచేలా ఉందని ధరల పెట్రోల్ తో పాటు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరల పెంపు పట్ల వారు తీవ్రంగా వ్యతిరేకించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, పొన మో ని కృష్ణ , నాయకులు గూడూరు కృష్ణారెడ్డి , అనసూయ, అలీ, సాయి, రామచంద్రం, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు .



# మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో భా.జ.పా.జెండా ఆవిష్కరణ

**మోత్కూరు, ఏప్రిల్ 09 (వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ 45"వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా మోత్కూరు పట్టణంలోని 1వ బూత్ లో బా.జ.పా. జెండా ఆవిష్కరణ"ను ఆ పార్టీ 1వ బూత్ అధ్యక్షుడు జినుకల దశరథ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో భా.జ.పా జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య కొనతం నాగార్జున రెడ్డి గౌరు శ్రీనివాస్ గుప్తా, దొంతి నర్సింహ్మారెడ్డి ,ఎడ్ల రాము, అధ్యక్షురాలు చాడ మంజుల, మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య, ,నాయకులు దశరథ,, మహిళా నాయకురాలు మరాఠీ విజయలక్ష్మి, యశోద, బీసు మధు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం రేషన్ షాపులకు అందిస్తున్న సన్న బియ్యంతో ఆ పార్టీ నాయకురాలు జినుకల లావణ్య వండించిన భోజనాన్ని వారి ఇంటిలోబా.జ.పా.నాయకులు భోజనం స్వీకరించారు.

# ప్రభుత్వ విప్ కుమారుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నేత చాడ శశిధర్ రెడ్డి

**మోటకొండూరు /వార్తా వేదిక సూర్య:**
తెలంగాణ ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుమారుడు బీర్ల శివమణి పుట్టినరోజు సందర్భంగా ఆయనను వారి ఇంట్లో అతన్ని కలిసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు



తెలిపిన మోటకొండూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,మాజీ సూపర్ ఎంపీటీసీ చాడ శశిధర్ రెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిర్ల శివమణి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్‌లో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసార కోరుకుంటూ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ నీ వెడుకున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో వారి వెంట చాడ కాంగ్రెస్ సీనియర్ నేత శ్రీధర్ తదితరులు ఉన్నారు.



# న్యాయం చేయాలంటూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 9(వార్త వేదిక సూర్య):**
మండలంలోని గౌస్ కొండ గ్రామంలో నా ప్లాట్ లో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టారని నాకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట కందాల (శివ) రాం రెడ్డి బుధవారం నిరసన వ్యక్తం చేశారు . ఈ విషయమై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈవో , డిపిఓ, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ విషయమై స్థానిక ఎంపీ ఓ కు ఫిర్యాదు చేసిన నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారని , ఫోన్ చేసిన స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి నోటీసు ఇవ్వడం జరిగిందని, అధికారులు సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తనకు న్యాయం జరిగేంత వరకు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తానని , ఆయన హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కేఎచ్ఆర్ ఫౌండేషన్

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 9(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం రాయిపల్లి గ్రామానికి చెందిన వడ్డెబోయిన సాయిలు అకాల మరణం చెందారు. నిరుపేద కుటుంబాన్నికి ఆర్థిక సాయం అందించడం జరిగింది.అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి



కేఎచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది వారితో పాటు పంజాల వెంకటేశం గౌడ్ 2000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొని బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొని వాళ్ల కుటుంబాన్ని పరామర్శించి పవిత్రమైన ఆత్మ శాంతి కోరాలని ఆ భగవంతుడు ప్రార్థిస్తున్నాం అని వారు వేడుకున్నారు.

# కొరటికల్ పోతిరెడ్డిపల్లిలో బడిబాట కార్యక్రమం

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 09 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం జడ్పీ హైస్కూల్ కొరటికల్ ఉపాధ్యాయులు సమీప గ్రామం అయిన పోతిరెడ్డిపల్లిలో చేపట్టారు గ్రామంలోని విద్యార్థుల ఇండ్లకు వెళ్లి ప్రభుత్వం అందించే అన్ని రకాల సౌకర్యాలను వినియోగించుకోవాలని ప్రభుత్వ బడికి పంపాలని తల్లితండ్రులను కోరారు, ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతానికి వెళ్లి తమ పిల్లలను ప్రభుత్వ బడికి పంపాలని కోరారు. పాఠశాలలో ఉన్న




కంప్యూటర్ ల్యాబ్ ,సైన్స్ ల్యాబ్ , డిజిటల్ తరగతులను తల్లి తండ్రులకు వివరించి తమ పిల్లలను ప్రభుత్వ బడికి పంపాలని కోరారు, ప్రభుత్వ పాఠశాలలో ఒత్తిడి లేని విద్య అందిస్తామని, వెనుక బడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టుతామని తెల్పారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న ,ఉపాధ్యాయులు రవి, వరప్రసాద్ ,శ్రీనివాస చారి, అనురాధ, వెంకటేశం, యూపీఎస్ పోతిరెడ్డి పల్లి ఎచ్ఎమ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

## - బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యశిల్ గౌడ్

**భువనగిరి ఏప్రిల్ /వార్తా వేధిక సూర్య:**
నిత్యం ధరలు పెంచుతూ పేదలపై బిజెపి ప్రభుత్వం పెనుబారాలు మోపుతుందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పేదల వాడుకునే గ్యాస్ నిత్యవసర సరుకుల్ని రోజురోజుకు పెంచుతూ సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని అన్నారు. ఎన్నికలు రాగానే ధరలు తగ్గించడం, అయిపోగానే పెంచడం బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.








## కాంగ్రెస్ పార్టీది అభయ హస్తం కాదు..
## భస్మాసుర హస్తం-బిజెపి పార్టీ

**మునుగోడు,ఏప్రిల్ 9(వార్త వేదిక సూర్య):** మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలంలోని నేర్మట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అధికారం కోసం చేయూత పథకము ద్వారా పెన్షన్ ప్రతి నెలకు రూ.ఎ 2000 నుండి రూ.ఎ4000 ఇస్తామని మరియు మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి గృహిణికి ప్రతి నెల రూ.ఎ2500/- అందజేస్తామని ప్రజలకు శాసనసభ ఎన్నికల ముందు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల పార్టీ తరుపున ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న BJYM రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ,మండల నాయకులు నారపాక మహేందర్ ,నందికొండ శ్రీ పాల్ రెడ్డి, దాసరి శంకర్ , బండమీది వెంకన్న , నాగరాజు,గిరి తదితరులు పాల్గొన్నారు

## ఉరుమడ్ల ఊర చెరువు మరమ్మతు పనులను ప్రారంభించిన
## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**చిట్యాల రూరల్,ఏప్రిల్ 9(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బుధవారం రోజున ఉరుమడ్ల గ్రామంలో 1 కోటి 18 లక్షల రూపాయల తో ఊర చెరువు మరమ్మతు పనులను ప్రారంభించారు.



ఈ కార్యక్రమమంలో వారి వెంట చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహ జిల్లా కాంగ్రెస్ నాయకులు & మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, వనమా వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, చిట్యాల మండల్ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఉయ్యాల నవీన్ కుమార్ గౌడ్ , సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, ఉద్యమ నాయకులు జనపాల శ్రీను, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్ మర్రి శ్రీకాంత్ ,నడింపల్లి గోపాల్, గుత్తా రవీందర్ రెడ్డి ,మేడబోయిన శ్రీను, గంగాపురం వెంకన్న,అనంతుల శంకర్, నడింపల్లి నర్సింహ, వేలిమినేటి హరీ ప్రసాద్, పెద్దగోని మల్లయ్య ఏలికట్టె గ్రామ మాజీ ఉప సర్పంచ్ సాగర్ల యాదయ్య ఉయ్యాల నవీన్, బద్దుల యాదయ్య, జల్లెల నర్సింహ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి మండల బి జె పి
## క్రియాశీలక సభ్యుల సమావేశం..

**నాంపల్లి, ఏప్రిల్ 9(వార్త వేదిక సూర్య):**
ఈరోజు భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా శాఖ పిలుపు మేరకు నాంపల్లి మండల. అధ్యక్షులు దాచేపల్లి నరసింహ ఆధ్వర్యంలో జరిగిన క్రియాశీలక సభ్యుల సమావేశానికి ముఖ్య వక్తగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ గారు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ నెల 10 11 12 తేదీలలో ప్రతి గ్రామంలో గామ్ చలో బస్తి చలో అభియాన్ కింద ప్రతి గ్రామానికి ఒక ముఖ్య వక్తని ఆ గ్రామానికి పంపించి. ఆ వక్త సుమారు ఎనిమిది గంటల పాటు పర్యటించి పార్టీ నిర్దేశించిన. బూత్ కమిటీల ఎన్నిక. పార్టీ జెండా ఆవిష్కరణ వివరాలు. వాజ్ పాయి శతజయంతి ఉత్సవాల.




పేరుమీద సేవా కార్యక్రమాలు నిర్వహించాలని. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేరుపైన ఆ గ్రామాలలో ఉన్నటువంటి యువకుల తోటి గ్రామ పెద్దలతోటి మేధావులతోటి కుల సంఘ నాయకులతోటి అవగాహన సదస్సులు నిర్వహించాలని. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో వార్డు మెంబర్ గాను సర్పంచ్ గాను ఎంపీటీసీగా గాను అవకాశం ఉన్నచోట ప్రతి కార్యకర్త పోటీ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా రాష్ట్ర కోశాధికారి వర్త్య శంకర్ నాయక్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్ బిజెపి మండల ఉపాధ్యక్షులు చల్లమల్ల కాంతారెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ఓబీసీ మోర్చ నాంపల్లి మండల అధ్యక్షులు పంగ ఈశ్వర్ బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు మారపాకుల శివ నాంపల్లి బూత్ అధ్యక్షులు తిప్పని శ్రీధర్ రెడ్డి పెద్దాపురం బూత్ అధ్యక్షులు పోలేని ప్రశాంత్ కూరాకుల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యాన్ని దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దు

### ఎమ్మెల్యే వేముల వీరేశం,
### నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 9(వార్త వేదిక సూర్య):**
గుండ్రాంపల్లి వెలిమినేడు, పెద్ద కాపర్తి గ్రామాలలో పి.ఏ.సి. ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను
శాసనసభ్యులు వేముల వీరేశం.నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. బుధవారం చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి వెలిమినేడు గుండ్రాంపల్లి గ్రామాలలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో పాటు జిల్లా కలెక్టర్ త్రిపాఠి గారితో కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏ సి రెడ్డి దయాకర్ రెడ్డి వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ చిట్యాల తాసిల్దార్ కృష్ణ నాయక్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం. రైతు సంఘం నాయకులు పెదకాపర్తి గుండ్రాంపల్లి. విలిమినేడు సంబంధించిన రైతు సంఘం నాయకులు రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి గిట్టుబాటు ధర పొందాలని అన్నారు.



# శ్రమదోపిడి, సామాజిక అణిచివేత, కుల వివక్షల అంతంకై పోరాడుదాం : సీఐటీయూ

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 9(వార్తా వేదిక సూర్య):**
సామాజిక న్యాయసాధన క్యాంపియన్ ఏప్రిల్ 6 నుండి 14 వరకు జరుగు కార్యక్రమాల్లో భాగంగా,సామాజిక ఉద్యమాలను బలపరచడం కొరకు, సీఐటీయూ ఆధ్వర్యంలో సామాజిక సంఘీభావ నిధి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని, బుధవారం సిఐటియు నలగొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలోని సంక్షేమ భవన్లో కార్మికులు,ఉద్యోగుల నుండి సేకరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు ఎండి సలీం మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడ లేని కుల వ్యవస్థ మన భారతదేశంలో ఉన్నది. శాస్త్ర సాంకేతిక రంగంలో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ,సాటి మనిషిని మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషం. కుల, మత ప్రాంతం,లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు మన భారత దేశంలో ప్రజల్ని, కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా దానికి అడ్డుగా ముళ్ళకంచెలు ఉన్నాయి. దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలకవర్గాలు కార్మిక వర్గంలో సున్నితమైన ఈ అంశం ముందుకు తెస్తున్నారు. దాంతో కార్మిక వర్గం ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడి వర్గాల తమ ప్రయోజనాలను కాపాడు కుంటున్నాయని అన్నారు.సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక న్యాయ సాధన క్యాంప్ నిర్వహించాలని, సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు. ఈ కార్యక్రమంలో



సిఐటియు అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాలను భాగస్వామ్యం చేయడం కొరకు.

ఏప్రిల్ 6న కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బీటీ రణదీర్ వర్ధంతి. నుండి ప్రారంభించి ఏప్రిల్ 10న శ్రామిక మహిళా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమనేత కామ్రేడ్ విమల రణదీవ్ జయంతిని, ఏప్రిల్ 11న భారతీయ సామాజిక సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక ఉద్యమ కారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు రాష్ట్రవ్యాప్తంగా.



సిఐటియు ఆధ్వర్యంలో సెమినార్లు,సదస్సు లువివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బాణాల. పరి పూర్ణాచారి , సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివొజు సైదాచారి, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ ,కోట్ల అశోక్ రెడ్డి, పాక లింగయ్య గుండాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి

### సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ

**మునుగోడు, ఏప్రిల్ 9(వార్త వేదిక సూర్య):**
నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు.బుధవారం చండూరులోని చండూర్ మార్కెట్ యార్డులో నర్రా రాఘవరెడ్డి గారి 10వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, నిజమైన ప్రతినిధి అంటే ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అలాంటి నాయకులలో నర్రా రాఘవరెడ్డి ఒకరని ఆయన అన్నారు.నేటితరం నర్రా రాఘవ రెడ్డి గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రజా ప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత కలిగి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, మాటలు చెప్పకుండా కాలం కాలయాపన చేయకుండా ప్రజలకు పనిచేసే విధంగా ఉండాలని అన్నారు. తన జీవితమంతా పోరాటాలతో సమస్యలతో కూడుకున్నప్పటికీ వడిదొడ్కు లేకుండా నమ్ముకున్న ఆశయం కోసం తుద కంట వరకు నిలబడ్డారని చెప్పారు. ఆయన అధికారులతో చర్చించేటప్పుడు తెలుగు భాషలోనే మాట్లాడేవారని, అధికారులతో కూడా మాతృభాషలోనే ప్రజలకు సమాధానం చెప్పాలని చెప్పే వారని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి పెద్ద ఊర్లో హైస్కూలు నిర్మాణం చేయించారని, మంచినీటి సమస్య, ఆరోగ్య సమస్యలు లేకుండా చూశారని చెప్పారు. ఆరోగ్య సమస్యలు నాయకత్వంగాని, ప్రజలు అనారోగ్యానికి గురి అయినప్పుడు స్వయంగా వెంటబెట్టుకొని వైద్యం చేయించే వారిని గుర్తు చేశారు. ఫ్లోరైడ్



విముక్తి పోరాటంలో మరియు ఎస్ఎల్బీసీ సొరంగంకై సాగిన పోరాటంలో నర్రా రాఘవ రెడ్డి గారు ప్రముఖులని అన్నారు. చట్టసభలలో ఇప్పుడు జరుగుతున్న చర్చలు లాగా ఆరోజు లో లేవని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు నిర్భయంగా ఆ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాఘవరెడ్డి గారు కోరారు.

నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి చేయాలనే తపనతోనే ఎస్ఎల్బీసీ సొరంగం అయితే ఆలస్యం అవుతుందని నార్ల తాతారావు వెంటబెట్టుకుని ఎన్టీ రామారావు దగ్గరికి తీసుకెళ్లి లిఫ్ట్ ద్వారా పూర్తి చేయాలని ఆయన సూచించారని ఆయన అన్నారు ప్రజా సమస్యలను తన సమస్యగా అనుకొని వారి సమస్యను వెంటనే పరిష్కరించిన మహనీయుడు నర్రా రాఘవరెడ్డి గారని అన్నారు. నర రాఘవ రెడ్డి గారిని ఆదర్శంగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మోగుదాల వెంకటేశం,చిట్టి మల్ల లింగయ్య,నేర్మట గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి, సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య, యాదయ్య, నరసింహ, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, కావలి బిక్షం, దోటి జగన్, కావలి చిరంజీవి, గాలెంక నరేష్, సాయం శేఖర్, పాశం శేఖర్, బొమ్మర గోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమించాలి

### - సిపిఎం జిల్లానాయకులు

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 9(వార్తా వేదిక సూర్య):**
ఆదర్శ ప్రజా నాయకులు, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నారి అయిలయ్య, పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. బుధవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో అమరజీవి నర్రా రాఘవరెడ్డి 10వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నారి అయిలయ్య, పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో గోరంగా వైఫల్యం చెందారని, కేంద్ర ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన భారాలను మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని, రేషన్ కార్డులు, అన్ని రకాల పెన్షన్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఎప్పటి వరకు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇచ్చి సన్న బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను కూడా ఇవ్వాలన్నారు. రబీ సీజన్లో ధాన్యం కొనుగోలును వెంట వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో మరియు ఎస్ఎల్బీసీ సొరంగంకై సాగిన పోరాటంలో నర్రా రాఘవ రెడ్డి గారు ప్రముఖులని అన్నారు. చట్టసభలలో ఇప్పుడు జరుగుతున్న చర్చలు లాగా ఆరోజు లో లేవని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు నిర్భయంగా ఆ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాఘవరెడ్డి కోరారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి చేయాలనే తపనతోనే ఎస్ఎల్బీసీ సొరంగం అయితే ఆలస్యం అవుతుందని నార్ల తాతారావు ను వెంటబెట్టుకుని ఎన్టీ రామారావు దగ్గరికి తీసుకెళ్లి లిఫ్ట్ ద్వారా పూర్తి చేయాలని సూచించారు. అందుకు అనుగుణంగానే నేటి ఎస్ఎల్బీసీ లిఫ్ట్ స్కీమ్ అని చెప్పారు. ఏ విషయాన్నైనా కులంకుషంగా చర్చించి పరిష్కరించే వారిని చెప్పారు.ప్రజా ప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత




కలిగి, ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, మాటలు చెప్పకుండా, కాలయాపన చేయకుండా ప్రజలకు పనిచేసే విధంగా ఉండాలని అన్నారు. తన జీవితమంతా పోరాటాలతో, సమస్యలతో కూడుకున్నప్పటికీ వడిదొడ్కు లేకుండా నమ్ముకున్న ఆశయం కోసం తుద కంట వరకు నిలబడ్డారని చెప్పారు. ఆయన అధికారులతో చర్చించేటప్పుడు తెలుగు భాషలోనే మాట్లాడేవారని, అధికారులతో కూడా మాతృభాషలోనే ప్రజలకు సమాధానం చెప్పాలని చెప్పే వారని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి పెద్ద ఊర్లో హైస్కూలు నిర్మాణం చేయించారని, మంచినీటి సమస్య, ఆరోగ్య సమస్యలు లేకుండా చూశారని చెప్పారు. ఆరోగ్య సమస్యలతో నాయకత్వం గాని, ప్రజలు అనారోగ్యానికి గురి అయినప్పుడు స్వయంగా వెంటబెట్టుకొని వైద్యం చేయించే వారిని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను తన సమస్యగా అనుకొని, వారి సమస్యను వెంటనే పరిష్కరించిన మహనీయుడు నర్రా రాఘవరెడ్డి అని అన్నారు. అమరజీవి నర్రా రాఘవరెడ్డి పేరుతో షుగర్, బిపి,ఫిట్స్, పక్షవాతం రోగులకు మందులు ఇస్తున్నామని చెప్పారు. ఇట్టి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ వర్ధంతి సభకు పుచ్చకాయల నర్సిరెడ్డి అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా నాయకులు బండా శ్రీశైలం, గంజి మురళీధర్, ఎండి సలీం, ఊట్కూరు నారాయణరెడ్డి, దండంపల్లి సత్తయ్య, నలుపరాజు సైదులు, అనురాధ, తుమ్మల పద్మ, పరిపూర్ణ చారి, కోట్ల అశోక్ రెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, నరేష్, బొల్లు వసంత కుమార్, రవీ, లింగయ్య, సైదాచారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.







## ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, ఏప్రిల్ 09(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ మల్కాజీగిరి బాబు, గ్రామ మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, నాయకులు కృష్ణారెడ్డి, మునుకుంట్ల నరసింహ, చిట్టంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలేరు ఎమ్మెల్యే కుమారుడు బీర్ల శివమణి జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి, ఏప్రిల్ 09(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి మండలంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుమారుడు బీర్ల శివమణి జన్మదిన వేడుకల్లో



తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు బుధవారం పాల్గొని వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంధ మల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, కృష్ణమూర్తి, బూరుగు బాలరాజు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి, ఏప్రిల్ 09(వార్తా వేదిక సూర్య):**
చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుర్కపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి కోరారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలం దృశ్య ప్రయాణికులకు, ప్రజలకు అవసర నిమిత్తం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శైలజ, కారోబార్ బోరెడ్డి యాదిరెడ్డి, పలుగుల రమేష్ ,వాటర్ మెన్ ఆంజనేయులు, గ్రామపంచాయతీ కార్మికులు, పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ధర తగ్గించాలి: దబ్బటి శేఖర్

**భువనగిరి, ఏప్రిల్ 09(వార్తా వేదిక సూర్య):**



సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధర తగ్గించాలని కోరుతూ పేద , మధ్య తరగతి ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడిందని పేద ప్రజల ను దృష్టిలో ఉంచుకొని పెంచిన వంట గ్యాస్ ధర ను వెంటనే తగ్గించాలని కోరుతూ సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ కేంద్ర ప్రభుత్వానికి పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాను గ్యాస్ సిలిండర్ ను ప్రజలకు ఇంటి దగ్గర సప్లై చేయకుండా రోడ్డుమీద వేసి గ్యాస్ ధర కాకుండా అదనంగా 50 రూపాయల నుంచి వంద రూపాయలు వసూలు చేస్తున్న గ్యాస్ ఏజెన్సీ ల పై అధికారుల స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

## నూతన ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ యువ నేత ఎం. నరేందర్ రెడ్డి

**గుమ్మడిదల,ఏప్రిల్ 09(వార్తా వేదిక సూర్య):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలానికి నూతన ఎమ్మార్వోగా పరమేశం ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు ఎం నరేందర్ రెడ్డి , మరియు మాజీ సర్పంచ్ తులసి దాస్, మాజీ ఎంపిటిసి గోవర్ధన్ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని.. ప్రజల సమస్యలపై అధికారులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మేకల యాదగిరి, ఆంజనేయులు, ఆకుల ఆంజనేయులు, లలిత, నాయకులు మద్దటి వీరస్వామి, సంతోష్ రెడ్డి, ఖాజా పాషా, సంఘం కుమార్, యాదగిరి, హరీష్, మంగలి మురళి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాలను ప్రారంభించిన సీఐ సురేష్ కుమార్

**భువనగిరి ఏప్రిల్ 9 (వార్త వేదిక సూర్య):**
భువనగిరి పట్టణ స్వర్ణకారులు చందాలు వేసుకొని స్వర్ణకార వీధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం నాడు టౌన్ సిఐ సురేష్ కుమార్, ఎస్సై కుమారస్వామి తో కలిసి ప్రారంభించారు. సంఘం అధ్యక్షులు ఇటికాల దేవేందర్ చారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. స్వర్ణకారులు స్వచ్ఛందంగా చందాలు వేసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. వ్యాపార రంగాల వారు ఈ విధంగా సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసుకొని దొంగతనాలను అరికట్టాలని కోరారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి నేరాలు జరగకుండా అరికట్టడానికి తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. అనంతరం స్వర్ణకార సంఘం నాయకులు సి ఐ, ఎస్ఐ లను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి శ్రీనివాస్ చారి, కోశాధికారి మునుగంటి సాయి, ఆల్



ఇండియా సీసీ మెంబర్ కీసరీ శ్రీకాంత్ చారి, గౌరవ అధ్యక్షులు దాసోజు విశ్వరూప చారి, లక్ష్మీనారాయణ, ఎర్రోజు రవి, జిల్లా విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి వెల్దుర్తి వేణు, జిల్లా కోశాధికారి



గిరిధరచారి, పట్టణ సభ్యులు పానుగంటి నరసింహ చారి, బారాది రమేష్, కుచ్చుల కంటి శ్రీనివాస్ చారి, తోగిటి భాస్కర్, ఎర్రోజు రాజు, ఆకునూరి ప్రసాద్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నర్రా రాఘవరెడ్డి ఆశయాలను నేటి యువత పాటించాలి

### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ

**నల్లగొండ, ఏప్రిల్ 09(వార్తా వేదిక సూర్య):**
నర్రా రాఘవరెడ్డి ప్రధాన శాసన సభా పక్ష నేతగా తనదైన పాత్ర పోషించి నేటితరం కమ్యూనిస్టులకు అదేవిధంగా ప్రజాప్రతినిధులకు ఆదర్శప్రాయమైన నాయకుడని వారి ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకు పోవడంలో ముందుండాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో నర్రా రాఘవరెడ్డి పదవ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారు మాట్లాడుతూ

ఆరుసార్లు శాసనసభకు ప్రధాన భూమిక పోషించి శాసనసభలో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడని అదేవిధంగా అసెంబ్లీలో పిట్టకథలతో అందరినీ ఆకట్టుకునే గొప్ప నాయకుడు అని వారు అన్నారు. నర్రా రాఘవరెడ్డి జీవితం నేటి తరం కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయం అని వారి ఆశయ సాధన కోసం యువత ముందుకు వచ్చి రోజురోజుకు పెరుగుతున్న మతోన్మాదం కుల వివక్షత పై పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు.

ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో




అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజల మీద ధరలబారాలు మోపి అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి తప్ప ప్రజలకు మేలు చేసే పరిస్థితులు ఎక్కడ కనబడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నర్రా రాఘవరెడ్డి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ప్రజా పోరాటాలు నిర్వహించడంలో ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,మాయ కృష్ణ , గడ్డం వెంకటేష్, ప్రజాసంఘాల నాయకులు వడ్డేబోయిన వెంకటేష్, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదయ్య, గడ్డం ఈశ్వర్, దండు గిరి, ధ్యానబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవరెడ్డి స్ఫూర్తితో ఇళ్ల స్థలాల సాధనకై పోరాడుదాం: సిపిఎం

### - పెద్దబండలో ఘనంగా 10వ వర్ధంతి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9(వార్త వేదిక సూర్య):**
సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాల సాధించేవరకు ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం పిలుపునిచ్చారు

బుధవారం నర్రా రాఘవరెడ్డి 10వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 20వ వార్డు పెద్దబండ సెంటర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పేదల హక్కుల కోసం పోరాడిన మహానేత అని కొనియాడారు. ఎస్ఎల్బీసీ కాలువ సాధన కోసం నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా కావడం కోసం కృష్ణ నీటిని నలగొండ జిల్లా తెప్పించడానికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఇల్లు లేని పేదలందరికీ సొంతింటి కల కోసం గ్రామాలలో వందల ఎకరాల భూములు కొనుగోలు చేసి పేదలకు పంపిణీ చేసినారని అన్నారు.

పేద రైతులకు బంజరాయి భూములను పట్టాలు ఇప్పించాడని అన్నారు. కల్లు గీత కార్మికుల, గ్రామ సేవకుల హక్కుల కోసం సంఘాలు ఏర్పాటు చేసి పోరాటాలు నడిపిన నాయకుడని



కొనియాడారు. వారి స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, శాఖ కార్యదర్శి పాక లింగయ్య, మహిళా శాఖ కార్యదర్శి మెడిశెట్టి లింగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు సలివొజు సైదాచారి, గుండాల నరేష్, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, నోముల యాదయ్య మన్నె శంకర్ తెలకపల్లి శ్రీను, బొంతు కృష్ణయ్య, బోళ్ల రమేష్, పాక మల్లయ్య, కోట సైదులు, పాక పరమేష్, దొరేపల్లి సైదులు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గోడపత్రాలు విడుదల

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :**
మోటకొండూర్ మండల కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘంగా యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయాలని అంబేద్కర్ చౌరస్తాలో రెడ్డి గట్టు శేషయ్య నగర్ లో వాల్పోస్టర్లు గోడపత్రాలు విడుదల చేశారు.

ఈ గోడపత్రికలు విడుదల చేసిన అనంతరం భవన నిర్మాణం కార్మిక సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొల్లూరి మల్లేశా మరియు బీరకాయల మల్లేశా మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణరంగం చాలా కీలకమైందని నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996 సంవత్సరంలోనే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయడం జరిగింది అని ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత పనిచేసే కార్మికులకు తంబు పడక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తంబో విధానం రద్దు చేసేందుకు పోరాటం నిర్వహించాలని అన్నారు.

మోట కొండూరులో 15వ తేదీన జరిగే మూడవ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొట్ల జహంగీర్, వంగపల్లి నరసింహ ,వంగపల్లి అశోక్, ఎండి పెద్దకాజా, బీరకాయల రాములు, జివిలిక పల్లి గణేష్ ,దామెర మురళి గజరాజు వెంకటేష్ బీరకాయల మధు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ కుమారుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నీడ్స్ ఎన్జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం

**మోటకొండూరు /వార్తా వేదిక సూర్య:**
తెలంగాణ ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య కుమారుడు బీర్ల శివమణి పుట్టినరోజు సందర్భంగా ఆయనను వారి ఇంట్లో కలిసి అతన్ని శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నిడ్స్ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిర్ల శివమణి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్‌లో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసార కోరుకుంటూ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ నీ వెడుకున్నట్లు తెలిపారు.



## భక్తి శ్రద్ధలతో రాహు , కేతువుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**మోత్కూరు: ఏప్రిల్ 09 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్‌లో ఉన్న శ్రీ సీతారామచంద్ర అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో బుధవారం నాడు రాహు, కేతువుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, రాహు, కేతువుల విగ్రహాలను దేవాలయానికి వితరణగా అందజేసి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహు, కేతువుల దోషాలు పోవడానికి భక్తులు స్వామి వారికి పూజలు చేసి విముక్తి పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులు శివార్ల జ్యోతి, కుమారుడు శివార్ల మణికంఠ, కూతురు శివార్ల మాలిక, పట్టణ కాంగ్రెస్ పారీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య ఆలయ అర్చకులు పారునంది సూరిబాబు శర్మ, పారునంది హరిబాబు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదవించాలి

### - హెచ్.ఎం కమలాకర్ రెడ్డి

**మోత్కూరు, ఏప్రిల్ 09 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలలో విధ్యర్డులను చదివించాలని మోత్కూరు మండలం పాలడుగు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యెరెడ్ల కమలాకర్ రెడ్డి కోరారు. బుధవారం నాడు పాలడుగు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులచే బడి బాట




కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలలో వెళ్తున్న విద్యార్థుల ఇళ్లలకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు అదేవిధంగా ప్రభుత్వం నుంచి( ఎస్.డి.ఎఫ్) నిధులు వచ్చే అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాలపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 'రాజాసాబ్' అప్‌డేట్




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో "రాజా సాబ్" సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. ప్రస్తుతం తిరుపతి, శ్రీకాళహస్తి దర్శనానికి వెళ్లారు దర్శకుడు మారుతి. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా రెబల్ ఫ్యాన్స్ "రాజా సాబ్" సినిమా అప్డేట్ కోసం రిక్వెస్ట్ చేయగా.. సమాధానం ఇస్తూ షూటింగ్ అప్డేట్ చెప్పారు డైరెక్టర్ మారుతి. డైరెక్టర్ మారుతి స్పందిస్తూ – "రాజా సాబ్" సినిమా షూటింగ్ చాలా పాజిటివ్ వైబ్స్ తో చేస్తున్నాం. కొంత టాకీ పార్ట్, సాంగ్స్ షూటింగ్ మాత్రమే మిగిలి ఉంది. వివిధ కంపెనీలు సీజీ వర్క్స్ చేస్తున్నాయి. వాటి నుంచి వచ్చే ఔట్ పుట్ చాలా ఎగ్జైటింగ్ గా ఉంది. సాంగ్స్ షూటింగ్ కంప్లీట్ అయితే లిరికల్ సాంగ్స్ ఒక్కొక్కటిగా రిలీజ్ చేస్తాం. సినిమా అంటే సమిష్టి కృషి. ఏ ఒక్కరి క్రాఫ్ట్ కాదు. ఎంతోమంది శ్రమ ఇందులో ఇన్వాల్వ్ అయి ఉంటుంది. అందుకే అనుకున్న టైమ్ కు కొంత ఆలస్యమవుతోంది. సీజీ వర్క్స్ కంప్లీట్ అయితే నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమా విడుదల తేదీని ప్రకటిస్తుంది. ఈ సినిమా కోసం మేము పడిన కష్టాన్ని, మా ప్యాషన్ ను వీలైనంత త్వరగా మీకు చూపించాలని కోరుకుంటున్నాం అని అన్నారు.

# మళ్లీ అదే మ్యాజిక్



మహేష్ బాబు, ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రంపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇండియన్ సినిమా చరిత్రలోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ గురించి ఓ ఫ్రేమ్ కూడా బయటకు రాకుండానే భారీ హైప్ క్రియేట్ అయ్యింది. ఇప్పుడు తాజాగా ఈ సినిమాకు సంబంధించి టాలీవుడ్‌లో ఓ క్రేజీ టాక్ వైరల్ అవుతోంది.. ఇక అసలైన రిలీజ్ డేట్ ఫిక్స్ అయిపోయిందని తెలుస్తోంది. ఇండస్ట్రీలో వినిపిస్తున్న బజ్ ప్రకారం, మహేష్‌బాబు29 సినిమాను 2027 మార్చి 25న విడుదల చేయాలని యూనిట్ టార్గెట్ చేసిందట. ఆ రోజు గురువారం కావడమే కాదు, ఆ వారం మార్చి 26వ తేదీకి గుడ్ ఫ్రైడే సెలవు కూడా ఉండడంతో లాంగ్ వీకెండ్ కలిసొచ్చే అవకాశం ఉంది. అదే డేట్‌కు 2022లో విడుదలైన RRR సినిమా ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయం సాధించింది. ఇప్పుడు అదే డేట్‌ను మహేష్ రాజమౌళి ప్రాజెక్ట్ కోసం కూడా బుక్ చేస్తే, మళ్లీ ఆ మ్యాజిక్ రిపీట్ అవుతుందా అనే ఉత్కంఠ మొదలైంది.

ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ఇప్పటికే వేగంగా సాగుతున్నాయి. కథ, లొకేషన్ల ఎంపిక, ఆర్ట్ వర్క్, యాక్షన్ బ్లూప్రింట్ పనుల్లో రాజమౌళి బృందం నిమగ్నమై ఉంది. మహేష్ బాబు కోసం పూర్తిగా కొత్తగా డిజైన్ చేస్తున్న అడ్వెంచర్ సెటప్, గ్లోబల్ బేస్డ్ యాక్షన్ డ్రామా ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా వన్ ఆఫ్ ది మోస్ట్ ఎవైటెడ్ మూవీస్‌గా నిలిపనుంది. ఇక రిలీజ్ డేట్ విషయానికి వస్తే, మార్చి 25 తర్వాత ఏప్రిల్ 7న ఉగాది, ఏప్రిల్ 15న శ్రీరామ నవమి వంటి పండుగల వరుసలు రావడం కూడా సినిమాకు కలిసొచ్చే అంశం.

ఇప్పుడు మహేష్‌బాబు29వ చిత్రం కూడా ఎలాగైనా వేసవి సీజన్‌ను టార్గెట్ చేస్తే, కలెక్షన్ల పరంగా మరో రికార్డు బ్రేక్ చేయడం ఖాయం అనే నమ్మకం ట్రేడ్ వర్గాల్లో ఉంది.

# 'పోలీస్ వారి హెచ్చరిక'లో విలన్ల ప్రేమగీతం ఆవిష్కరణ

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ 'పోలీస్ వారి హెచ్చరిక' చిత్రం నుంచి ఒక వినూత్నమైన ప్రేమగీతం ఆవిష్కరణ జరిగింది. ఈ సినిమాలో విలన్లు ప్రేమగీతాలు పాడుకునే విభిన్నమైన కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ పాటను నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు. తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బెల్లి జనార్ధన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, "సాధారణంగా సినిమాల్లో హీరో-హీరోయిన్లు ప్రేమగీతాలు పాడుకుంటారు. కానీ, ఈ సినిమాలో విలన్లు డ్యూయెట్‌లు పాడుకోవడం ఒక వెరైటీ కాన్సెప్ట్. ఈ సినిమా విడుదలైన తర్వాత విలన్లకు కూడా డ్యూయెట్‌లు పెట్టే ట్రెండ్ మొదలవుతుందని నా నమ్మకం. ఇలాంటి సరికొత్త పాటను ఆవిష్కరించే అవకాశం రావడం నాకు సంతోషంగా ఉంది," అని అన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ, "పోలీస్ వారి హెచ్చరిక' సినిమా పాటలను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించాం. త్వరలో సెన్సార్ పనులు పూర్తి చేసి, ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధం చేస్తున్నాం," అని తెలిపారు.



నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ, "ఈ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో వీలైనన్ని ఎక్కువ థియేటర్లలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక కొత్త అనుభవాన్ని అందిస్తుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.



# 'కన్నప్ప' రిలీజ్ డేట్ పోస్టర్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీం ప్రాజెక్టుగా కన్నప్ప సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కన్నప్పపై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. కన్నప్ప నుంచి వచ్చిన పోస్టర్లు టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. మరీ ముఖ్యంగా పాటలు అయితే కన్నప్పపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాయి. ప్రస్తుతం కన్నప్ప టీం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. మోహన్ బాబు, విష్ణు, ప్రభుదేవా వంటి వారు యూపీ సీఎంను కలిశారు. కన్నప్ప టీంను యూపీ సీఎం సాదర స్వాగతాలతో ఆహ్వానించారు. యూపీ సీఎం ఆతిథ్యానికి కన్నప్ప టీం ఫిదా అయింది. ప్రముఖ చిత్రకారుడు రమేష్ గొరిజాల గీసిన చిత్రపటాన్ని యూపీ సీఎంకు మోహన్ బాబు బహూకరించారు. అనంతరం కన్నప్ప రిలీజ్ డేట్ పోస్టర్‌ను యూపీ సీఎం ఆదిత్య నాథ్ రిలీజ్ చేసి అభినందించారు. జూన్ 27న కన్నప్ప చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు.

అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్ వంటి భారీ తారాగణం నటించిన సంగతి తెలిసిందే.

# లవ్‌లో నటాషా

భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యా నుంచి నటాషా స్టాంకోవిక్ విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటి నుండి నటాషా లవ్ లైఫ్ గురించి చాలా గుసగుసలు వినిపిస్తున్నాయి. చాలా సార్లు నటాషా పేరు తన ప్రాణ స్నేహితుడు అలెగ్జాండర్ అలెక్స్ ఇలిక్‌తో లింకప్ చేస్తూ కథనాలు వెలువడ్డాయి. ఇప్పుడు నటాషా సోషల్ మీడియాలో అలాంటి ఒక నిగూఢమైన పోస్ట్‌ను షేర్ చేసింది. దీన్ని చూసి అందరూ ఆమె మళ్ళీ ప్రేమలో పడిందంటూ ఊహిస్తున్నారు.

నిజానికి నటాషా స్టాంకోవిక్ ఇటీవలి పోస్ట్ సారాంశం ఇలా ఉంది. ఇది చదవగానే, ప్రేమ మళ్ళీ ఆమె జీవితంలోకి ప్రవేశించిందని అందరూ భావించారు. నటాషా తన పోస్ట్‌లో -మళ్ళీ ప్రేమలో



పడటం బాగుంది- అని సింపుల్ క్యాప్షన్ ఇచ్చారు. ఇది మాత్రమే కాదు.. ఈ పోస్ట్‌లో సీక్రెట్ వ్యక్తిని ట్యాగ్ చేసింది. ఈ పోస్ట్‌లో నటాషా స్టాంకోవిక్ అనేది తెలుసుకోవాలని అందరూ ఆసక్తిగా ఉన్నారు. అయితే ఇది రణబీర్ కపూర్ ఇన్‌స్టా ఖాతా అని కొద్దిరోజుల క్రితం వాదనలు వినిపించాయి. అతడు త్వరలో సోషల్ మీడియాలో అధికారికంగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. రణబీర్ సాఫ్ట్ లాంచ్ ఇలాంటి పోస్ట్‌ల ద్వారా జరుగుతోంది.

కానీ ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. హార్దిక్ -నటాషా వివాహం అయిన నాలుగు సంవత్సరాల తర్వాత విడిపోయారు. మొదట వారిద్దరూ సోషల్ మీడియాల ద్వారా అభిమానులకు ఈ విషయాన్ని తెలియజేశారు.

# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ : ప్రదీప్ మాచిరాజు



**టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో ప్రదీప్ మాచిరాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.**

**ప్రదీప్ యాంకర్‌గా యాక్టర్‌గా ఈ జర్నీ ఎలా అనిపిస్తుంది ?**

చాలా లక్కీగా ఫీల్ అవుతున్నాను. సరైన సమయంలో మంచి అవకాశాలు వచ్చాయి. ప్రేక్షకుల నుంచి మంచి సపోర్టు లభించింది. ఆర్జేగా, టెలివిజన్ యాంకర్ గా యాక్టర్ గా ఇన్నోవేటివ్ గా వర్క్ చేసే అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు మంచి కథ చెప్పే ఛాన్స్ కుదిరింది. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఇప్పుడు నాపై మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్నాను. లక్షల్లో ఒక్కరికి మాత్రమే లభించే అవకాశంగా భావిస్తున్నాను.

**ఈ సినిమాని మీ ఫ్రెండ్స్ అంతా కలిసి నిర్మించడానికి కారణం ఏమిటి?**

ఫస్ట్ సినిమా తర్వాత మరో మంచి కంటెంట్ ఉన్న సినిమాని చేయాలని ప్లాన్ చేశాం. చాలా కథలు విన్నాం. లక్కీగా ఈ కథ దగ్గర ఆగాం. ఈ కథకి ఫౌండేషన్ నుంచి వర్క్ చేసాం. అందుకే కొంచెం టైం పట్టింది. మా ఫ్రెండ్స్ సినిమా అంటే ఇంట్రెస్ట్. సినిమా అంటే ప్యాషన్ ఉన్న వాళ్ళందరూ కలిసి ఈ సినిమాని చేసాం. అందరం కలిసి ఒక ఆపర్చునిటీని క్రియేట్ చేసుకున్నాం. ఫస్ట్ నుంచి లాస్ట్ చార్ట్ వరకు ప్రాపర్ ఎంటర్‌టైనర్ ఇది. ఫ్యామిలీ అంతా కూర్చుని సమ్మర్‌లో హ్యాపీగా చూసే సినిమా. ఫ్యామిలీ ఆడియన్స్ మా నుంచి ఎలాంటి కంటెంట్ ని ఆశిస్తారో అలాంటి కంటెంట్ ఇందులో వుంది. ఆడియన్స్ థియేటర్స్ కి వచ్చి హాయిగా ఎంజాయ్ చేయొచ్చు.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ఎలాంటి కథ?**

మా సినిమాలో కథే మంచి ఎంటర్‌టైన్మెంట్. దీన్ని ఒక చందమామ కథల చూడొచ్చు. అనగనగా ఒక ఊరు. అక్కడ ఓ అమ్మాయి. ఆ ఊరికి వెళ్ళిన ఒక సివిల్ ఇంజనీర్. ఆ ఊర్లో కొన్ని కట్టుబాట్లు ఉంటాయి. ఆ రూల్స్ మధ్య హీరో ఎలా ఇరుక్కున్నాడు? అనేది చాలా ఇంట్రెస్టింగ్ గా ప్రజెంట్ చేయడం జరిగింది.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి టైటిల్ గురించి?**

ఇది పవన్ కళ్యాణ్ టైటిల్. మా కథ అనుకున్నప్పుడే లక్కీగా ఈ టైటిల్ ని అనుకున్నాం. పవన్ కళ్యాణ్ డెబ్యు సినిమా టైటిల్ తో ఒక సినిమా చేస్తున్నామంటే మాపై బాధ్యత పెరిగింది. అన్ని జాగ్రత్తలు



తీసుకుని ఈ సినిమా చేయడం జరిగింది. టైటిల్ కు తగ్గట్టు చాలా చక్కని అచ్చ తెలుగు సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత ఈ టైటిల్ పర్ఫెక్ట్ అని ఆడియన్స్ ఫీల్ అవుతారు. పవన్ కళ్యాణ్ టైటిల్ తో ఒక సినిమా చేయడం మా అదృష్టం.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో కృష్ణ అనే పాత్రలో కనిపిస్తాను. చాలా స్మార్ట్ క్యారెక్టర్. ఈ సినిమాలో నేను ఎంత చిరాకు పడతానో ఆడియన్స్ అంత ఎంటర్‌టైన్ అవుతారు. ఆ క్యారెక్టర్ పడే కష్టాలు చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటాయి. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. స్క్రిప్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. డైరెక్టర్స్ నితిన్ భరత్ నాతో ఎప్పటినుంచో జర్నీ చేస్తున్నారు. నా టైమింగ్ వాళ్ళకి తెలుసు. దానికి తగ్గట్టుగా ఈ కథని చాలా బ్యూటిఫుల్ గా డిజైన్ చేశారు.

**హీరోయిన్ దీపికా పిల్లి గురించి?**

ఈ సినిమా హీరోయిన్ పాత్రకు ఒక తెలుగు అమ్మాయి కావాలి. ఆడిషన్స్, లుక్ టెస్ట్, వర్క్ షాప్ అన్నీ చేసిన తర్వాతే దీపికని హీరోయిన్ గా తీసుకోవడం జరిగింది. తను చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఆడియన్స్ డెఫినెట్ గా సర్‌ప్రైజ్ అవుతారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY, and Printed at SURYA DIGITAL PRINTERS, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com